ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://epaper.prajakalam.in
https:// prajakalam.in
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం


PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 29-07- 2025 సంపుటి: 16 , సంచిక: 114, నిజామాబాద్ పేజీలు : 12, వెల : 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్

# పూర్తి చేశాం



**ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు ఎంతవరకైనా వెళ్తాం**
**దాయాది తోక జాడిస్తే మళ్లీ సిందూర్.. లోక్‌సభ చర్చలో రాజ్‌నాథ్**
**మన సైనికుల పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసింది**

న్యూఢిల్లీ, జూలై 28: ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా పెకలించివేసేందుకు నవీన భారతదేశం ఎంతవరకైనా వెళ్తుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. భారత సాయుధ దళాలు ఉగ్రవాద స్థావరాల ధ్వంసం విషయంలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంతో ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చామని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ మాట్లాడారు. పాకిస్థాన్‌పై తీసుకున్న సైనిక చర్యతో భారత్ తన రక్షణ కోసం ఎంతకైనా తెగిస్తుందని ఉగ్రవాదులు, వారి మద్దతుదారులకు గట్టి సందేశం ఇచ్చినట్లయిందని చెప్పారు. శాంతి వచనాలను అర్థం చేసుకోలేని వారిపై కఠిన చర్యలు తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని స్పష్టం చేశారు. "మే 7న రాత్రి భారత బలగాలు తమ శక్తి, సామర్థ్యాలు చాటిచెప్పాయి. పీవోకే, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపాయి. ఏడు ఉగ్ర శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేశాయి. కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశాయి. సైన్యానికి అభినందనలు. దేశ ప్రజలను రక్షించడం మా ప్రభుత్వ బాధ్యత" అని రాజ్‌నాథ్ తెలిపారు. భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిర్చింది తానేనన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలను తిరస్కరించారు. మనపై ఎవరి ఒత్తిడీ లేదని స్పష్టం చేశారు. పాక్ మళ్లీ తోక జాడిస్తే మళ్లీ ఆపరేషన్‌ను కొనసాగిస్తామన్నారు. "ఆపరేషన్ సిందూర్‌తో మన వాయుసేన పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసింది. ఉగ్ర శిబిరాల్లోకి చొచ్చుకెళ్లి మరీ ఉగ్రవాదులను హతమార్చాం" అని రాజ్‌నాథ్ చెప్పారు. "మనం చేసిన దాడులతో పాక్ కాళ్ల బేరానికి వచ్చింది.

తరువాయి 2వ పేజీలో...




## పహల్గాం ఉగ్రవాదుల

# ఎన్‌కౌంటర్

- సులేమాన్ సహా ముగ్గురి హతం
- ఉగ్రవాదుల వద్ద చైనా శాటిలైట్ కమ్యూనికేషన్ పరికరాలు
- 14 రోజులుగా ట్రాక్ చేసిన బలగాలు
- దాచిగామ్ అడవుల్లో వేట..
- మెరుపు దాడితో ఆట కట్టించిన భద్రతా దళాలు

శ్రీనగర్, జూలై 28: పహల్గాం ఉగ్రదాడితో 26 మందిని పొట్టనబెట్టుకున్న ముష్కరులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. 'ఆపరేషన్ మహాదేవ్' పేరుతో సోమవారం ఉదయం చేపట్టిన దాడుల్లో.. పహల్గాం మాస్టర్‌మైండ్ సులేమాన్ షా అలియాస్ హాషిం మూసా అలియాస్ అబూ సులేమాన్, మరో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతిచెందిన మిగతా ఇద్దరు ఉగ్రవాదులను యాసిర్ అలియాస్ హరీస్, అబూ హమ్జాగా అనుమానిస్తున్నారు. నెల రోజుల కిందట భద్రతాబలగాలు సులేమాన్, ఇతర ఉగ్రవాదుల కోసం వేటను ప్రారంభించాయి. ఈ క్రమంలో దాచిగామ్ అడవులను జల్లెడ పట్టాయి. దట్టమైన అడవుల్లో.. హర్వాన్ ప్రాంతంలో శాటిలైట్ సిగ్నల్స్

తరువాయి 2వ పేజీలో...



## ఏపీ, తెలంగాణ జల విద్యుత్ వివాదంపై

# విచారణ 19కి వాయిదా

**సుప్రీంలో ఏపీ ప్రభుత్వం పిటిషన్లు**

న్యూఢిల్లీ, జూలై 28 : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య నెలకొన్న జల విద్యుత్ వివాదంపై విచారణను సుప్రీంకోర్టు వచ్చే నెల 19వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ ప్రభుత్వం అనుమతులు లేకుండా విద్యుదుత్పత్తి చేస్తోందంటూ 2021 ఏడాది మొదట్లో కేంద్రానికి ఏపీ ఫిర్యాదు చేసింది. అదే ఏడాది జూలై 14న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అలాగే జల విద్యుదుత్పత్తిపై తెలంగాణ సర్కారు జారీ చేసిన జీవో 34ను రద్దు చేయాలని కోరుతూ గతేడాది సెప్టెంబరు 7న సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేసింది. ఆ రెండు పిటిషన్లను కలిపి సోమవారం జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ అంశంలో సుదీర్ఘ వాదనలు వినాల్సిన అవసరం ఉన్నందున కేసు విచారణను వాయిదా వేస్తున్నట్టు ధర్మాసనం పేర్కొంది.

## బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రం మీద

# ఒత్తిడి పెంచుదాం..



**ఆగస్టు 5న పార్లమెంటులో వాయిదా తీర్మానాలు**
**6న జంతర్ మంతర్ వద్ద ప్రజా ప్రతినిధుల ధర్నా**
**ఏడో తేదీన 200 మంది నాయకులతో రాష్ట్రపతి వద్దకు**
**బీసీ రిజర్వేషన్ బిల్లులను వెంటనే ఆమోదించాలని వినతి**
**కార్యాచరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం**

హైదరాబాద్, జూలై 28: (ప్రజాకలం ప్రతినిధి): బీసీ రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. ఈ మేరకు కార్యాచరణను ఖరారు చేసింది. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో చేపట్టాల్సిన కార్యాచరణకు ఆమోదం తెలిపింది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా ఆగస్టు ఐదో తేదీన పార్టీ ఎంపీల ద్వారా పార్లమెంటు ఉభయ సభల్లో వాయిదా తీర్మానాలు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులందరితో ఆగస్టు 6న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని నిర్వహించి, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని నిర్ణయం తీసుకుంది. అలాగే, ఆగస్టు ఏడో తేదీన ముఖ్యమంత్రితోపాటు మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా దాదాపు 200 మంది ప్రతినిధులతో రాష్ట్రపతిని కలిసి బిల్లుల ఆమోదం కోరుతూ వినతి పత్రం అందించాలని నిర్ణయించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను వెంటనే ఆమోదించాలని విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది. ఇందుకు ముఖ్యమంత్రి సహా లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత, రాజ్యసభ పక్షనేత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరతారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సచివాలయంలో క్యాబినెట్ సమావేశం జరిగింది. నాలుగున్నర గంటలకు పైగా సాగిన ఈ సమావేశంలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చర్చించారు. అనంతరం మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరిలతో కలిసి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరులకు వివరాలు వెల్లడించారు. "రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుటుంబాల వారీగా

తరువాయి 2వ పేజీలో...

## 20 ఏళ్లు మీరు అక్కడే

# కూర్చోండి

**విపక్షాలపై షా ఫైర్**



న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారం నాడు వాడివేడి చర్చ జరుగుతుండగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. చర్చ సందర్భంగా భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణలో అమెరికా ప్రమేయం లేదని కేంద్రమంత్రి ఎస్.జైశంకర్ చెప్పడంతో విపక్ష సభ్యులు ఆయనపై ప్రశ్నలు కురిపించారు. దీంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఫైర్ అయ్యారు. 'మరో 20 ఏళ్లు మీరు అక్కడే కూర్చుండిపోతారు' అంటూ విపక్షాలపై మండిపడ్డారు. 'విపక్షాల తీరుపై నేను అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా. వాళ్లకు భారత విదేశాంగ మంత్రిపై నమ్మకం లేదు. కానీ కొన్ని ఇతర దేశాలపై విశ్వాసం కనబరుస్తుంటారు. విదేశం (ఫారెన్) అంటే ఆ పార్టీకి ఉన్న మక్కువ ఏమిటో నేను అర్థం చేసుకోగలను.

తరువాయి 2వ పేజీలో...

## కాల్పుల విరమణలో


# అమెరికా పాత్ర లేదు..

**మోదీకి ఫోన్ కాల్ రాలేదు..**
**కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్**

న్యూఢిల్లీ: భారత్–పాకిస్థాన్ మధ్య ఇటీవల జరిగిన కాల్పుల విరమణలో అమెరికా ప్రమేయం ఎంతమాత్రం లేదని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారం ప్రత్యేక చర్చలో జైశంకర్ మాట్లాడారు. కాల్పుల విరమణకు సంబంధించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని ఈ సందర్భంగా కేంద్రమంత్రి తేల్చి చెప్పారు. అమెరికా మధ్యవర్తిత్వంపై వస్తున్న ఊహాగానాలను కొట్టివేశారు. ఏప్రిల్ 22– జూన్ 17 మధ్య ప్రధానమంత్రి మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ కాల్ సంభాషణలు జరగలేదని సభకు వివరించారు. భారత్–పాక్ మధ్య డైరెక్ట్ కమ్యూనికేషన్ అనంతరమే కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చినట్టు చెప్పారు. ఇందులో మూడో పార్టీ ప్రమేయం లేదని స్పష్టం చేశారు.

**డీజీఎంఓలు మాట్లాడుకోవాల్సిందే..**

పాకిస్థాన్ కాల్పులపై భారత్ విరుచుకుపడటంతో కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నామంటూ పాక్ నుంచి భారత ప్రభుత్వానికి ఫోన్ కాల్స్ వచ్చాయని, అయితే ప్రొటోకాల్ ప్రకారం ఇలాంటి సమాచారం అధికారికంగా పాకిస్థాన్ డీజీఎంఓ నుంచి రావాలని ఇండియా పట్టుపట్టిందని జైశంకర్ సభకు తెలిపారు. లష్కరే తొయిబా ప్రాక్సీ అయిన ది రెసిస్టెంట్ ఫ్రంట్



(టీఆర్ఎఫ్) ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించడం వెనుక భారత దౌత్యానికి క్రెడిట్ దక్కుతుందని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదానికి చిరకాలంగా పాకిస్థాన్ మద్దతిస్తున్న విషయాన్ని ఇండియా బలంగా ప్రపంచ దేశాల ముందుకు తీసుకువెళ్లిందన్నారు. ప్రపంచానికి పాకిస్థాన్ నిజస్వరూపం వెల్లడించడంలో సక్సెస్ అయ్యామని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సహించేది లేదనే విధానాన్ని ఇండియా అనుసరిస్తోందన్నారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై పోరు కేవలం ఆపరేషన్ సిందూర్‌కు పరిమితం కాదని.. దేశ ప్రజలు, వారి ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని చెప్పారు. జాతీయ భద్రతపై భారత్ దృఢ వైఖరి కొనసాగిస్తోందని, పాకిస్థాన్ జాతీయులకు వీసా ఆంక్షలు కొనసాగుతాయని వివరించారు. ఉగ్రవాదం ముప్పును ఎదుర్కొనేందుకు అనుసరిస్తున్న విస్తృత వ్యూహంలో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# సిగాచి యాజమాన్యంతో రేవంత్ కుమ్మక్కు

**ఇంకా చర్యలెందుకు తీసుకోలేదు - వెంటనే పరిహారమివ్వాలి: హరీశ్‌రావు**

హైదరాబాద్, జూలై 28: (ప్రజాకలం ప్రతినిధి): సిగాచి పరిశ్రమ యాజమాన్యంతో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఘటన జరిగి నెలరోజులు కావొస్తున్నా యాజమాన్యాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని మండిపడ్డారు. ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంగారెడ్డి కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని వెంటనే చెల్లించాలని, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. మృతులకు రూ.కోటి పరిహారం చెల్లిస్తామని సీఎం రేవంత్ ప్రకటించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. పరిశ్రమలో 46 మంది చనిపోతే ఇప్పటివరకు కేవలం 15 మందికి, అది కూడా రూ.10లక్షల చొప్పున మాత్రమే ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లంతైనట్లుగా ప్రకటించిన 8 మందిని కూడా చనిపోయినట్లుగా ధ్రువీకరించి వారి కుటుంబాలకు కూడా రూ.కోటి పరిహారం అందించాలని హరీశ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మరోవైపు, సిగాచిలో ప్రమాదానికి గల కారణమేంటనేది తేల్చడంతో పాటు నిర్వాహకులను అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశాం

మొదటి పేజీ తరువాయి...

మన త్రివిధ దళాలను తట్టుకోలేక పాక్ డీజీఎంవో వెంటనే మన కు ఫోన్ చేశారు. కాల్పుల విరమణ చేసుకుందామని మన డీజీఎంవోను కోరారు" అని స్పష్టం చేశారు.

**పాక్ విమానాల గురించి అడగరేం?...**మన సైనికుల సత్తాపై అనుమానాలు వ్యక్తం చేయడం, ప్రశ్నించడం సరికాదని రాజ్‌నాథ్ విపక్షాలకు హితవు పలికారు. "ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల పని. కానీ, మన ప్రతిపక్ష సభ్యులు మాత్రం మన యుద్ధ విమానాలు ఎన్ని కూలిపోయాయని పదేపదే ప్రశ్నిస్తుంటారు. మన దళాలు ఎన్ని పాకిస్థానీ విమానాలను కూల్చేశారని మాత్రం అడగరు" అని విపక్షాలపై ధ్వజమెత్తారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నామని.. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదని అన్నారు. 'ఏ పరీక్షలో అయినా ఫలితం ముఖ్యం. అంతేకానీ పెన్సిల్ విరిగిందా?, పెన్ను పోయిందా? అన్నది విషయం కాదు' అని వ్యాఖ్యానించారు.మనవైమానిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని పాక్ క్షిపణులు, డ్రోన్లు ఇతర దీర్ఘశ్రేణి ఆయుధాలను వాడిందని.. వాటన్నింటినీ మన బలగాలు సమర్థంగా తిప్పికొట్టాయని చెప్పారు.

**అమెరికాకు సంబంధమే లేదు: జైశంకర్**

ఆపరేషన్ సిందూర్‌కు, అమెరికాకు ఎలాంటి సంబంధం లేదని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. వాణిజ్యంపై ఏ దశలోనూ, ఎన్నడూ అమెరికాతో చర్చలే జరపలేదని లోక్‌సభలో తెలిపారు. అలాగే అమెరికా అధ్యక్షుడి నుంచి ప్రధాని మోదీకి ఎలాంటి ఫోన్ కాల్ రాలేదని తేల్చిచెప్పారు. పాక్ డీజీఎంవో నుంచి విజ్ఞప్తి వచ్చిన తర్వాతే కాల్పుల విరమణ పాటించినట్లు చెప్పారు. కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యల నేపథ్యంలో జైశంకర్ ఈ మేరకు వివరణ ఇచ్చారు. ఐక్యరాజ్య సమితిలో 190 దేశాలకు గాను 187 దేశాలు ఆపరేషన్ సిందూర్‌కు మద్దతిచ్చాయని గుర్తుచేశారు. జైశంకర్ మాట్లాడుతుండగా.. ప్రతిపక్ష సభ్యులు అంతరాయం కలిగిస్తుండడంతో హోంమంత్రి అమిత్ షా కల్పించుకున్నారు. తన సీటు నుంచి లేచి నిలబడి మాట్లాడుతూ.. "మన విదేశాంగ శాఖ మంత్రిపై ప్రతిపక్షాలకు నమ్మకం లేదు. వారికి వేరే దేశంపై ఉంది. వారి పార్టీలో విదేశానికి ఉండే ప్రాధాన్యం నాకు తెలుసు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మన యుద్ధ విమానాలు ఎన్ని కూలాయి**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై చేసిన దాడుల్లో మన యుద్ధ విమానాలు ఎన్ని కూలాయని లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉప నేత గౌరవ్ గొగోయ్ ప్రశ్నించారు. నిఘా వర్గాల వైఫల్యం వల్లే పహల్గాం ఉగ్రదాడి జరిగిందని, దీనికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. "పహల్గాంకు ఉగ్రవాదులు వచ్చి ఎలా దాడి చేయగలిగారో రాజ్‌నాథ్ చెప్పలేదు. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు మేం తప్పకుండా కొన్ని ప్రశ్నలు అడుగుతాం. ప్రభుత్వం వాటికి కచ్చితంగా సమాధానం చెప్పాలి" అని గొగోయ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది చనిపోయి 100 రోజులు గడిచిందని.. ఇప్పటివరకు దాడికి కారకులను ప్రభుత్వం పట్టుకోలేకపోయిందని ప్రశ్నించారు. "ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని చెబుతున్నారు. అలాంటప్పుడు ఇది విజయవంతమైందని ఎలా ప్రకటిస్తున్నారు" అని అడిగారు. పాకిస్థాన్ మనదేశం ముందు మోకరిల్లేందుకు సిద్ధమైనప్పుడు.. 'మీరెందుకు యుద్ధాన్ని ఆపారు? ఎవరికి లొంగిపోయారు?' అన్న విషయాన్ని ప్రధాని మోదీ వెల్లడించాలని డిమాండ్ చేశారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిర్చానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 26 సార్లు ప్రకటించారని, ఐదారు యుద్ధ విమానాలు కూలిపోయాయని కూడా చెప్పారని గుర్తు చేశారు.

# పహల్గాం ఉగ్రవాదుల ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి...

వెళ్తున్నట్లు గుర్తించిన బలగాలు.. 14 రోజులుగా ఆ ప్రాంతంపై నిఘా పెట్టి, ఉగ్రవాదులను ట్రాక్ చేశాయి. రెండ్రోజుల క్రితం ఉగ్రవాదుల షెల్టర్ వద్ద దాడికి వ్యూహాన్ని రచించాయి. ఈ క్రమంలో స్థానిక సంచార జాతుల సహాయం తీసుకున్నాయి. ఉగ్రవాదులు పైన టెంట్ వేసుకుని, భూమిలో తవ్విన గొయ్యిలో నక్కినట్లు గుర్తించాయి. సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన 24 బృందాలు, నాలుగు పారా రెజిమెంట్ బలగాలు, జమ్మూకశ్మీర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలతో సంయుక్తంగా 'ఆపరేషన్ మహాదేవ్'ను చేపట్టాయి. ఉగ్రవాదుల షెల్టర్‌పై కాల్పులు జరిపాయి. ఈ దాడిలో సులేమాన్ సహా.. ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. డ్రోన్ కెమెరాల ద్వారా.. ఉగ్రవాదులను గుర్తించినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలిలో రెండు ఏకే-47 తుపాకులు, ఒక ఎం4 కార్బైన్, 17 గ్రనేడ్లు, తూటాలు, చైనాకు చెందిన శాటిలైట్ కమ్యూనికేషన్ పరికరాలు, ఇతర సామగ్రిని భద్రతాబలగాలు సీజ్ చేశాయి. ఉగ్రవాదులు కోలుకునేలోపే.. భద్రతాబలగాలు ఆపరేషన్‌ను పూర్తిచేసినట్లు తెలుస్తోంది. కాగా.. పహల్గాం ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన పర్వేజ్ అహ్మద్ జోథార్, బషీర్ అహ్మద్‌లను పోలీసులు గత నెలలో అరెస్టు చేసిన విషయం తెలిసిందే..! అయితే.. 'ఆపరేషన్ మహాదేవ్' గురించి భద్రతాబలగాలు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మృతదేహాల పోస్టుమార్టం పూర్తయ్యాక.. వారిని సులేమాన్, అబూహమ్జా, యాసిర్‌గా తేలితే.. అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న భద్రతా దళాలను నార్తర్న్ కమాండ్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ప్రతీక్ శర్మ అభినందించారు.

**ఎవరీ సులేమాన్?**

పాక్ ఆర్మీకి చెందిన స్పెషల్ సర్వీస్ గ్రూప్‌లో పనిచేసిన సులేమాన్.. ఆ తర్వాత లష్కరే తాయిబా శిక్షణ పొందాడు. 2023లో భారత్‌లోకి చొరబడ్డాడు. బారాముల్లా సహా.. పలు ఉగ్రదాడులకు ఇతడు నాయకత్వం వహించాడు. ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో ఉగ్రదాడి జరిపి.. 26 మందిని పొట్టనబెట్టుకున్నాడు. ఈ దాడికి ఎల్‌ఈటీ అనుబంధ ద రెసిస్టెన్స్ ఫ్రంట్ బాధ్యత వహించింది. అప్పట్లోనే ఉగ్రవాదులను భద్రతాబలగాలు ట్రాక్ చేసినా.. వారు అడవుల్లో తప్పించుకున్నారు.

**మహాదేవ్ పేరెందుకు?**

దాచిగామ్ సమీపంలో మహాదేవ్ పర్వతం ఉంది. అందుకే.. ఈ ఆపరేషన్‌కు మహాదేవ్‌గా పేరు పెట్టినట్లు తెలుస్తోంది.

# 20 ఏళ్లు మీరు అక్కడే కూర్చోండి

మొదటి పేజీ తరువాయి...

దాని అర్థం ఆ పార్టీ వ్యవహారాలను ఇక్కడ రుద్దమని కాదు. ఆ కారణంగానే వాళ్లు అక్కడ ఉండిపోయారు. మరో 20 ఏళ్లు కూడా అక్కడే ఉండిపోతారు' అంటూ అమిత్‌షా నిప్పులు చెరిగారు.

**ప్రసంగానికి అడుగడుగునా అడ్డు..**

పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై జరిగిన చర్చలో జైశంకర్ మాట్లాడుతుండగా విపక్ష సభ్యులు పలుమార్లు అంతరాయం కలిగించారు. దీంతో అమిత్‌షా జోక్యం చేసుకుంటూ 'మీ సొంత విదేశాంగ మంత్రినే మీరు నమ్మరా?' అంటూ విపక్షాలపై మండిపడ్డారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణలో అమెరికా ప్రమేయం లేదని, ఏప్రిల్ 22 (పహల్గాం ఘటన జరిగిన రోజు) నుంచి జూన్ 27 వరకూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలూ జరగలేదని జైశంకర్ చర్చ సందర్భంగా సభకు వివరణ ఇచ్చారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రం మీద

# ఒత్తిడి పెంచుదాం..

మొదటి పేజీ తరువాయి...

సర్వే చేశాం. సర్వే నివేదికను సబ్ కమిటీ ద్వారా పరిశీలింపజేశాం. ఏడాదిలోపులోనే క్యాబినెట్ కూడా దానిని ఆమోదించింది. ఆ తర్వాత మార్చిలో.. స్థానిక సంస్థల్లో, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను అన్ని పార్టీల సహకారంతో శాసనసభలో ఆమోదించాం. వాటిని మార్చి 22న గవర్నర్ ఆమోదం కోసం పంపాం. మార్చి 30న గవర్నర్ వాటిని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. అదే సమయంలో, పంచాయతీరాజ్ చట్టంలో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని తొలగిస్తూ ఈనెల 10న ఆర్డినెన్స్‌ను తయారు చేసి, 14న గవర్నర్‌కు పంపించాం. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతికి పంపినందున.. ఈ ఆర్డినెన్స్‌ను ఆమోదించాల్సిందిగా గవర్నర్‌కు విజ్ఞప్తి చేశాం. దీనిని కూడా ఆయన రాష్ట్రపతికి పంపించినట్లు మాకు సమాచారముంది. తప్పకుండా సానుకూల నిర్ణయం వస్తుందని వేచి చూస్తున్నాం" అని పొన్నం ప్రభాకర్ వివరించారు. అందుకే మూడు రోజులపాటు ఢిల్లీలో ఉండి, రాష్ట్రపతిని కలవాలని క్యాబినెట్‌లో నిర్ణయించామని తెలిపారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలు, పార్టీకి చెందిన 100 మంది ఎంపీలం రాష్ట్రపతిని కలవాలనుకుంటున్నామని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులందరం ఢిల్లీకి వెళుతున్నామని, బీసీ మేధావులు, బీసీ నాయకులు, కుల సంఘాల నాయకులందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. 42% రిజర్వేషన్లు ఆశించే ప్రతి బీసీ బిడ్డా ఢిల్లీకి రావాలని విజ్ఞప్తి చేశారు.

**బీజేపీ ఎంపీలూ.. సహకరించండి**

"స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటూ హైకోర్టు తేదీలను ప్రకటిస్తోంది. కేంద్రం నుంచి పంచాయతీలకు రావాల్సిన నిధులు రావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి ద్వారా బిల్లులను ఆమోదింపజేయాలని కేంద్రాన్ని క్యాబినెట్ ముక్త కంఠంతో కోరుతోంది. రాష్ట్రంలో అర్వింద్, బండి సంజయ్, ఈటల రాజేందర్, కృష్ణయ్య, లక్ష్మణ్ వంటి ఐదుగురు బీజేపీ బీసీ ఎంపీలున్నారు. పాయల్ శంకర్ బీసీ ఎమ్మెల్యేగా ఉన్నారు. రాష్ట్రపతి వద్ద ఉన్న బిల్లులను ఆమోదింపజేసుకురమ్మని వీరందరినీ అడుగుతున్నాం" అని పొన్నం విజ్ఞప్తి చేశారు. కానీ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వంటివారు విమర్శిస్తున్నారని, వాటిని బీజేపీ బీసీ నేతలు ఖండిస్తారనుకున్నామని వ్యాఖ్యానించారు. 90 శాతానికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో శాసన సభ, ఇతర వేదికలపై అందరికీ విజ్ఞప్తి చేశామని, కానీ.. రాజకీయ పార్టీలు అహేతుకంగా ఉంటున్నాయని, నిజాయితీగా వ్యవహరించడం లేదని తప్పుబట్టారు. శాసన సభలో బిల్లులకు ఆమోదం తెలిపి.. ఢిల్లీకి వెళ్లేసరికి మోకాలడ్డుతున్నాయని, కడుపులో కత్తులు పెట్టుకుని, అలుముకుని చంపాలని ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. రాజకీయంగా బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని, అయినా... కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని చెప్పారు. "ఇది ఎవరికీ వ్యతిరేకం కాదు. కిషన్ రెడ్డి స్థానంలో బీసీకి మంత్రి పదవి ఇవ్వాలని అంటున్నారు. కిషన్‌రెడ్డే మంత్రిగా ఉండాలి. కానీ.. బీసీ రిజర్వేషన్లకు మద్దతివ్వాలి. దీనికి ఆర్.కృష్ణయ్య నాయకత్వం వహించాలి. మీ పార్టీ ఎంపీలను ఒప్పించి, ఢిల్లీకి తీసుకురావాలి. మాకు భేషజాలు లేవు. మీ వద్దకు రావడానికి సిద్ధంగా ఉన్నాం" అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వంకంటే బీసీ నాయకులపైనే ఎక్కువ బాధ్యత ఉందని, దీనికి సహకరించాలని పేరుపేరునా కోరుతున్నామని అన్నారు. "మేం అవివేకంగా 42 శాతం కావాలని అడగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా సర్వే చేసింది. విమర్శలు రాకుండా మరోసారి నమోదు చేసింది. క్యాబినెట్ చర్చించింది. అయితే, బిల్లులకు రాష్ట్రపతి వద్ద కాలయాపన జరుగుతోంది. వాటిని త్వరగా ఆమోదించాలని కోరుతున్నాం" అని వ్యాఖ్యానించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కల్పనతోనే 50 శాతం పరిమితి తొలగిపోయిందని, ప్రస్తుతం బీసీలకు 29 శాతం, ఎస్సీలకు 15, ఎస్టీలకు 10%, ఈడబ్ల్యూఎసలకు 10% చొప్పున మొత్తం 64% రిజర్వేషన్లు నడుస్తున్నాయని వివరించారు.

**అప్పుడు తెలియదా?**

"50 శాతం పరిమితి గురించి రాంచందర్‌రావు మాట్లాడుతున్నారు. కానీ, ఎంపిరికల్ డేటా ఉంటే.. రాష్ట్రాలు ముందుకు వెళ్లొచ్చని ఇందిరా సాహ్నీ కేసులో స్పష్టంగా చెప్పారు" అని మంత్రి పొన్నం గుర్తు చేశారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని రాంచందర్‌రావు వంటివారు ఇప్పుడు మాట్లాడుతున్నారని, మరి, శాసన సభలో బిల్లులను ఆమోదించినప్పుడు ఆ విషయం బీజేపీ నాయకులకు తెలియదా? అని నిలదీశారు. అసెంబ్లీలో మద్దతు ఇచ్చినందుకు రాంచందర్‌రావు అయినా బీజేపీ ఎమ్మెల్యేలైనా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సీఎం అంటూ ప్రకటించారని, శాసనసభాపక్ష నేత పదవిని బీసీకి ఇవ్వలేదని, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ నేత ఉంటే తొలగించారని తప్పుబట్టారు. కిషన్ రెడ్డిని రాజీనామా చేయాలని అడగడం లేదని, రిజర్వేషన్లకు మద్దతివ్వాలని కోరుతున్నామని అన్నారు.

**క్యాబినెట్ తీసుకున్న ఇతర నిర్ణయాలు**

రవాణా శాఖకు సంబంధించి రాష్ట్రంలో ఉన్న అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను రద్దు చేయాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర సరిహద్దుల్లో మొత్తం 15 చెక్ పోస్టులు ఉన్నాయి. జాతీయ రహదారులపై రవాణాకు ఇబ్బంది లేకుండా వాటిని తొలగించాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సూచించింది. ఇకపై సిబ్బందితో కాకుండా వాహన్, అడ్వాన్స్‌డ్ సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ కొనసాగుతుంది.

కోర్ తెలంగాణ అర్బన్ సిటీ ఏరియాతోపాటు రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. మైక్రో బ్రూవరీస్ చట్టానికి పలు సవరణలు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

**బీసీలకు కేసీఆర్ ద్రోహం చేశారు**

గతంలో పదేళ్లు తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ బీసీలకు తీరని ద్రోహం చేశారని క్యాబినెట్ ఆక్షేపించింది. "అన్ని సామాజిక వర్గాల రిజర్వేషన్ల పరిమితి 50 శాతం దాటకూడదని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో ప్రత్యేక నిబంధనను పొందుపర్చారు. కేసీఆర్ తెచ్చిన ఈ చట్టం బీసీల రిజర్వేషన్ల పెంపునకు ప్రధాన అడ్డంకిగా మారింది. కేసీఆర్ బీసీలకు చేసిన ద్రోహాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం.. జూలై 10న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆ చట్టాన్ని సవరించాలని నిర్ణయం తీసుకుంది. చట్ట సవరణ చేస్తూ ఆర్డినెన్సు తీసుకురావాలని తీర్మానించింది. చట్టంలో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్ నిబంధనను ఎత్తివేసేలా సవరణ ఆర్డినెన్స్ ఫైలును ఈనెల 14న గవర్నర్‌కు పంపింది. గవర్నర్ దీనిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించినట్లు ప్రభుత్వానికి సమాచారం అందింది. అందుకే, రెండు బిల్లులు, ఆర్డినెన్సును వెంటనే ఆమోదించాలని రాష్ట్రపతికి క్యాబినెట్ విజ్ఞప్తి చేస్తోంది" అని ప్రభుత్వం ఓ ప్రకటనలో వివరించింది. కాగా, వ్యక్తిగత కారణాలతో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమావేశానికి హాజరు కాలేదు.

# హైదరాబాద్ లో రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ప్రైడ్స్ రోడియో నైట్స్

## కల్చర్, కాక్టెయిల్స్ మరియు దేశీ బీట్స్ మిళితం చేసిన ఒక బోల్డ్ అనుభవం - అమెరికానాను సెలెబ్రేట్ జరుపుకోవడం!







**హైదరాబాద్, జూలై 28 (ప్రజాకలం ప్రతినిధి) :** రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ప్రైడ్ రోడియో నైట్స్ ప్రారంభంతో హైదరాబాద్ లో రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ప్రైడ్ బాగా వెలిగిపోయింది - ఇది అమెరికానా మరియు వైల్డ్ వెస్ట్ స్ఫూర్తితో హై-ఎనర్జీ వేడుక. సాయంత్రం మ్యూజిక్, గేమ్స్, కాక్టెయిల్స్ మరియు డెనిమ్-ప్రేరేపిత కళను ఒక అద్భుతమైన నేపథ్యంలో చూసారు, ఇది బ్రాండ్ యొక్క శక్తివంతమైన గుర్తింపును పూర్తిగా క్యాప్చర్ చేసింది. హైదరాబాద్ సోమాజిగూడలోని ఆక్వా పార్కులో నిర్వహించిన ఈ కార్యక్రమం యువత, పట్టణ వినియోగదారుల్లో ఆసక్తిని రేకెత్తించడంతో పాటు అమెరికన్ స్ఫూర్తిని పెంపొందించేలా రూపొందించారు.

ఇంటరాక్టివ్ ఆకర్షణలను కలిగి ఉన్న పాశ్చాత్య-నేపథ్య విశ్వంలోకి అతిథులు అడుగు పెట్టారు: లాసో ఛాలెంజ్ లు మరియు హ్యామర్ స్లామ్ గేమ్స్ నుండి AR-పవర్డ్ ఫోటో మూమెంట్స్ వరకు, మరియు హాజరైన వారు పర్సనలైజ్డ్ మరియు హ్యాండ్-పెయింటెడ్ చిత్రాలను తీసుకోవడానికి ఒక DIY జోన్. వైబ్ ప్రత్యేకంగా క్యూరేటెడ్ అమెరికన్ బైట్స్, ప్రత్యేకమైన కాక్టెయిల్ సర్వ్ లు మరియు రాత్రంతా ఎనర్జీ సజీవంగా ఉంచే బీట్ లు ఉన్నాయి.

"రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ప్రైడ్ రోడియో నైట్స్ అనేది అమెరికానా, స్వేచ్ఛ మరియు కల్చర్ అన్వేషణ యొక్క స్ఫూర్తిని తట్టుకోవడం - మ్యూజిక్ మరియు లిక్కర్ తాజాగా మరియు రిఫ్రెష్ గా అనిపించే విధంగా కలవడం."అని డియాజియో ఇండియా మార్కెటింగ్ అండ్ పోర్ట్ఫోలియో హెడ్, వైస్ ప్రెసిడెంట్ వరుణ్ కూరిచ్ అన్నారు.

నేటి యువ వినియోగదారులు గుర్తింపు మరియు మంచి దృక్పథాన్ని ప్రతిబింబించే అనుభవాలను కోరుతున్నారు. రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ప్రైడ్ రోడియో నైట్స్ అనేది ఆ గుణం యొక్క మంచి అవకాశం - వినియోగదారులు బ్రాండ్ తో నిజంగా ఏకం కాగల ఒక అద్భుతమైన టచ్ పాయింట్.

ధైర్యసాహసాలతో అమెరికానా యొక్క మంచి అనుభవాన్ని మిళితం చేయడం ద్వారా, మేము ఒక కొత్త కల్చర్ నియమావళిని రూపొందిస్తున్నాము. రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ప్రైడ్ యాంకర్, కానీ అసలు కథ మేము ట్యాప్ చేస్తున్న మైండ్ సెట్.

రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ప్రైడ్ రోడియో నైట్స్ హైదరాబాద్ లో అరంగేట్రం చేసిన తరువాత, భారతదేశంలోని ఇతర నగరాలకు వ్యాపిస్తుంది, కొత్త తరం వినియోగదారులను స్వేచ్ఛ, సాహసం మరియు అమెరికన్ ప్రేరేపిత విస్కీ కల్చర్ యొక్క రుచిని అనుభవించడానికి ఆహ్వానిస్తుంది.

# కాంగ్రెస్ పార్టీ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధి మరియు శ్రేయస్సు గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నాయి

## -రాజ్యాంగ హక్కుల పరిధిలో మైనారిటీలకు రక్షణ కల్పిస్తున్నాము మరియు వాటిని వినియోగించుకోవడం ద్వారా యువత భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. ప్రభుత్వ సలహాదారు : ముహమ్మద్ అలీ షబ్బీర్ మీడియాతో ప్రసంగించారు.

నిజామాబాద్ జిల్లా ప్రజా కలం ప్రతినిధి: ముదస్సర్ అలీ జులై 29

ప్రభుత్వ సలహాదారు ముహమ్మద్ అలీ షబ్బీర్ నిజామాబాద్ పర్యటన సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో, ప్రభుత్వ సలహాదారు ముహమ్మద్ అలీ షబ్బీర్ అర్హులైన దరఖాస్తుదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. తరువాత, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద స్టాప్ ఓవర్ వద్ద మీడియాతో మాట్లాడుతూ, దేశంలో, ముఖ్యంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అందించే ముస్లిం మైనారిటీ సంక్షేమ పథకాలు మరియు ప్రాజెక్టుల నుండి ప్రయోజనం పొందాలంటే, ముస్లింలు తమ రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యా మరియు సాంకేతిక నైపుణ్యాలను ఉపయోగించి దేశంలోని యువతను మరియు దేశంలోని ప్రతి రంగంలోనూ మెరుగ్గా సంస్కరించాలని మరియు భవిష్యత్తులో ఆరోగ్యకరమైన సమాజాన్ని సృష్టించాలని అన్నారు. తెలంగాణలో ముస్లిం మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 4% రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా, రాష్ట్రంలోని లక్షలాది మంది ముస్లిం బాలురు మరియు బాలికలు విద్యా మరియు పోటీ విద్యా రంగాలలో ప్రముఖ స్థానాలను సాధించారని ఆయన అన్నారు. 4% రిజర్వేషన్లతో, నేడు 22 లక్షల మంది ముస్లిం విద్యార్థులు వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు మరియు ఇతర ముఖ్యమైన రంగాలలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అందించిన 4% రిజర్వేషన్లతో, నేడు మన సమాజంలో విద్యా మరియు పోటీ విప్లవం వచ్చిందని



ఆయన అన్నారు. 10% రిజర్వేషన్ల ఏర్పాటు ముస్లిం మైనారిటీలకు రాజకీయంగా మరియు సామాజికంగా ప్రాతినిధ్యం వహించడానికి ఒక చారిత్రాత్మక అవకాశాన్ని కల్పిస్తుందని ముహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. 10% రిజర్వేషన్ ఆమోదం పొందిన తర్వాత, ముస్లింలకు %వీూజ్ఞూజ% సర్పెచ్ మరియు కార్పొరేషన్లలో 42% వాటా ద్వారా ఎన్నికల అవకాశాలు కూడా కల్పించబడతాయని ఆయన అన్నారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధి మరియు శ్రేయస్సు కోసం, సమాజంలోని అన్ని ముఖ్యమైన ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రాజెక్టులను స్వాగతించడానికి మరియు బాగా ఉపయోగించుకోవడానికి ముందుకు రావాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. మైనారిటీలకు ఇచ్చే రిజర్వేషన్లు మతం ఆధారంగా కాకుండా వెనుకబడిన తరగతుల ఆధారంగా ఇవ్వబడుతున్నాయని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు, మైనారిటీల హక్కుల సమానత్వం కోసం అందించిన చొరవలు, ప్రాజెక్టులపై చర్చించినట్లు ముహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రుల సమక్షంలో రాహుల్ గాంధీ ప్రశంసలు అందుకున్నారని, తెలంగాణలో ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన వైఖరిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, సర్వే నివేదిక ఆధారంగా రిజర్వేషన్లపై దాని వైఖరిని సవాలు చేయడానికి మార్గం సుగమం అయిందని మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. అంతేకాకుండా, దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేపై వ్యాఖ్యానిస్తూ, తెలంగాణలో నిర్వహించిన సర్వేలో మొదటిసారిగా మతపరమైన కాలమ్ మరియు విద్యావంతులైన 3.9 శాతం మంది మతం మరియు కులానికి బదులుగా "నేను భారతీయ పౌరుడిని" అని నమోదు చేశారని ఆయన అన్నారు. తెలంగాణలో నిర్వహించిన సర్వేలో ముస్లింలకు బిసిఇ సర్టిఫికేట్ గుర్తింపు మరియు పౌరసత్వానికి మార్గదర్శకంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, తెలంగాణలో మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ముస్లింల అభివృద్ధి మరియు శ్రేయస్సు గురించి కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఆలోచిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ తో పాటు మాజీ డిప్యూటీ మేయర్ ఎంఏ ఫాహిమ్, సీనియర్ కార్పొరేటర్ ఎంఏ ఖుద్దూస్, మాజీ కో-ఆప్ సభ్యుడు అష్ఫాక్ అహ్మద్ ఖాన్ పాపా, మాజీ సీనియర్ కార్పొరేటర్లు కాంగ్రెస్ ముహమ్మద్ ముజాహిద్ ఖాన్, ముహమ్మద్ మిస్బాహుద్దీన్ పాల్గొన్నారు.



**గళం మీద కలం మాది**

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

మంగళవారం, జూలై 29, 2025




## పేద ప్రజల సొంత ఇంటి కల
## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

**- ఇందిరమ్మ ఇల్లు పథకంతో నెరవేరుతుంది**
**- కాంగ్రెస్ నాయకులు రాంప్రసాద్**



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 28 (ప్రజా కలం)

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదల ప్రజల సొంత ఇంటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంప్రసాద్ సోమవారం రోజు లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కొరకు పనులు ప్రారంభించిన సందర్భంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఇందిరమ్మ ఇల్లు నిర్మించే తీసుకురావడం ఎంతో సంతోషం గా ఉందని లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టణంలోని 18 వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ ప్రారంభోత్సవంలో నాయకులు పాల్గొనగా ఈ సందర్భంగా లబ్ధిదారులు వారిని సన్మానించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో, 25వ వార్డు ఇన్చార్జి రాంప్రసాద్, నాయకులు , మొహిసిన్, సజ్జద్ , ముజ్జు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ స్పాట్ అడ్మిషన్

మేడిపల్లి జూలై 28 (ప్రజా కలం ప్రతినిధి)

మండల కేంద్రంలోని కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఈ నెల 30న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ నిషాత్ షాహెదా పేర్కొన్నారు. అరవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో 10 సీట్లు, ఇంటర్ కంప్యూటర్ సైన్స్ వోకేషనల్ గూపులో ఫిమేల్ 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని స్పెషల్ ఆఫీసర్ తెలియజేశారు.

## మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు

ఇబ్రహీంపట్నం జూలై 28 (ప్రజా కలం ప్రతినిధి)

మండలంలోని యామపూర్, వేములకుర్తి గ్రామాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పలు ఆత్మీయ కుటుంబాలను పరామర్శించారు. యామపూర్ గ్రామంలో నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన






యువకుడు ఎలాల జగన్ తల్లిదండ్రులు, భూమారెడ్డి కుటుంబ సభ్యులను ఆయన ఆదివారం పరామర్శించారు. అలాగే ఇటీవల మరణించిన కాంగ్రెస్ నాయకుడు కిశే కొమ్ముల తుక్కారెడ్డి సతీమణి కుటుంబాన్ని, కుమారుడు సంతోష్‌ను ఆయన పరామర్శించారు. వేములకుర్తి గ్రామంలో గుడ్ల రామకృష్ణ (అర్మూర్ పిపి) నానమ్మ మృతి చెందడంతో, వారి అంత్యక్రియల్లో జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. అనంతరం రామకృష్ణ, గుడ్ల నాగరాజు కుటుంబ సభ్యులను ఆయన సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ అంకతి రెడ్డి, క్యాతం తిరుపతి రెడ్డి, తలారి ఆనంద్, మోర్తాడ్ గంగారెడ్డి, కనుక నగేష్, ఏలేటి జనార్ధన్, రావుల గణేష్, దశరథం, విగ్నేష్, ప్రశాంత్, పెంట లింబాద్రి, వేంకటాద్రి, రామానుజం, రాణి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు తప్పవు

**- పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

పెద్దపల్లి,జూలై 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పట్టణంలో రోడ్లు,డ్రైనేజీలు,ఎస్సారెస్పీ కాలువలు,ఎల్లమ్మ చెరువులో చెత్త వేయడంపై మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇప్పటికే మినీ ట్యాంక్ బండ్ ఎల్లమ్మ చెరువు పైన చెత్త వేసినందుకు పెద్దపల్లికి చెందిన ఓ వ్యాపారికి రూ.11 వేల జరిమానా విధించినట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు,వ్యాపారస్థులు ఎవరూ రోడ్లపైన,డ్రైనేజీలో గానీ,ఎస్సారెస్పీ కాలువల వెంబడి గానీ,ఎల్లమ్మ చెరువులో గానీ చెత్త వేయవద్దని సూచించారు.ముఖ్యంగా కొందరు రాత్రి వేళ బైకులపై చెత్తను తీసుకొచ్చి రోడ్ల పైన వేస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.పట్టణ ప్రజలు,వ్యాపారస్తులు మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి చెత్తను అందించి,స్వచ్ఛ పెద్దపల్లి నిర్మాణంలో భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్,జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్,ప్రదీప్ పాల్గొన్నారు.

## మెట్ పల్లి క్లబ్ అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయండి

**- సబ్ రిజిస్టర్ కు వినతి పత్రం సమర్పించిన శాశ్వత సభ్యుల వారసులు**



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 28(ప్రజా కలం) మెట్ పల్లి క్లబ్ ను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినారని రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని సబ్ రిజిస్టర్ కు శాశ్వత సభ్యుల వారసులు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ పల్లి క్లబ్ బాడీ మెంబర్స్ మేమే అంటూ చలామణి అవుతూ కొందరు చేసిన నిర్వాకానికి సోమవారం శాశ్వత సభ్యుల వారసులందరూ కలిసికట్టుగా సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లి మెట్ పల్లి క్లబ్ బైలాస్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ క్లబ్ బాడీ మెంబర్స్ మేమే అంటూ శాశ్వత సభ్యులకు మరియు చనిపోయిన వారసులకు ఎలాంటి సమాచారం తెలియజేయకుండా అనుమతులు తీసుకోకుండా పేపరు ప్రకటన ఇవ్వకుండా అందులోని కొంతమంది బాడీ మెంబర్స్ గా ఏర్పడి తమ స్వార్థం కొరకు సిండికేట్ గా ఏర్పడి మెట్ పల్లి నడిబొడ్డున కలిగి ఉన్న అత్యంత ఖరీదైన భూమిని కేవలం వారి స్వార్థం కొరకు తక్కువ రేటుకు అట్టి భూమిని విక్రయించి సొమ్ము చేసుకుందాం, అని ప్రయత్నించి అతి తక్కువ రేటుకు విక్రయించడం జరిగింది.బైలా ప్రకారం ఏదైనా క్లబ్ అమ్మి వేయాలి అనుకున్నప్పుడు పూర్తి సభ్యుల అంగీకారం తోనే అట్టి క్లబ్ ని ఇంకో వేరే అనుసంధానమైన క్లబ్బులకే విక్రయించాలి అలా కాకుండా సొంత నిర్ణయాలు తీసుకొని నియమ నిబంధనలు వ్యతిరేకించి ఇట్టి రిజిస్ట్రేషన్ చేసినందుకు వారిని కఠినంగా శిక్షించి అట్టి రిజిస్ట్రేషన్ ని క్యాన్సల్ చేసి అట్టి రిజిస్ట్రేషన్ పై పూర్తిస్థాయి విచారణ చేయించి రిజిస్ట్రేషన్ రద్దు చేసి మళ్లీ మెట్ పల్లి క్లబ్ పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో చనిపోయిన శాశ్వత సభ్యుల వారసులందరూ పాల్గొనడం జరిగింది

### ఆదివాసి గుత్తి కోయ గూడాలలో సౌకర్యాలు కల్పించి
## మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

**- తెలంగాణ టిడిపి మండల అధ్యక్షులు చిలువేరు అన్నమయ్య**



మంగపేట జులై 28 (ప్రజా కలం ప్రతినిధి)

ఏటూరునాగారం మండలములోని ఎన్నో ఎండ్లు గా ఆదివాసీ గోత్తి కోయ ప్రజలు నివసిస్తున్నారు వీరికి సరియైన సౌకర్యములు లేవు ముఖ్యంగా ఈ వర్షకాలంలో ఎక్కువగా సీజనలు వ్యాదులు వస్తాయి కాబట్టి గూడెంలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి మలేరియా వ్యాదులు రాకుండా దోమ తెరలు మంజూరు చేయాలి అలాగే ఎటువంటి అనారోగ్యనికి గురికాకుండ జాగ్రత్త చర్యలు చేపట్టాలి. గోత్తి కోయగూడెం లో నివసించే వారికి కులం నివాస దృవీకరణ పత్రములు ఇవ్వడములు లేదు ఎన్నో సంవతరముల గా నివాసము వుంటున్న వీరికి రేషన్ కార్డులు కుడా లేవు అదార్డు కార్డులు లేవు. కావునీ వీరిని పరిశీలించి అదారు క్యాంపు నిర్వహించి మరియు వీరికి ఓటరు కార్డులు, రేషన్ కార్డులు, కుల, నివాస, దృవీకరణ పత్రాలు ఇవ్వాలి లేకపోతే విద్యార్థులు అర్ధరంగా చదువులు అపే పరిస్థితి వస్తుంది.

వీరు జీవనాదరంగా వున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించాలి. గోత్తి కొయగూడెం లో నివిసేంచు ఆదివాసీలకు రోడ్డు సౌకర్యము కల్పించాలి వీరికి నివాసము వుండటానికి సరియైన ఇల్లు లేకపోవడము వలన ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోత్తి కోయగూడెంలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇప్పించి వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఐటీడీఏ టు పిఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## పేదల సంతోషమే కాంగ్రెస్ లక్ష్యం

**రూ.90 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**





పెద్దపల్లి,జూలై 28:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ప్రజల సంక్షేమం,స్థానిక అభివృద్ధికి పెద్దపీట వేస్తూ,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సోమవారం పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట,ముత్తారం గ్రామాల్లో సుమారు 90 లక్షల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు.ఇందులో నూతన డ్రైనేజీలు,సిసి రోడ్ల నిర్మాణాలు ఉన్నాయి.ముత్తారం గ్రామంలో మహిళా సంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే,గౌరెడ్డిపేట,ముత్తారం గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం పేదల కళ్లల్లో ఆనందం చూడటమే అని స్పష్టం చేశారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలు ఇళ్లు, రేషన్ కార్డులు పొందలేక వంచనకు గురయ్యారని ఆయన విమర్శించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను విజయరమణ రావు ప్రజలకు వివరించారు.రెండు లక్షల రూపాయల రుణమాఫీ,తిరిగి రుణ సదుపాయం,500లకే గ్యాస్ సిలిండర్,ఉచిత విద్యుత్,ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ,రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలకు 10 లక్షలకు పెంపు,కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు,సన్న ధాన్యానికి 500ల బోనస్, ఇందిరమ్మ ఇళ్లు,కొత్త రేషన్ కార్డుల వంటి పథకాలు ప్రతి కుటుంబానికి చేరువ అవుతున్నాయని తెలిపారు.కేవలం ఒకటిన్నర సంవత్సరంలోనే ఇన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన ఉద్ఘాటించారు.గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజీలు, రవాణా వంటి మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.తాను 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే, అభివృద్ధి,సంక్షేమ పథకాలను మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకువెళ్లే వీలుంటుందని విజయరమణ రావు అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,ఎంపీడీఓ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,సింగిల్ విండో నర్సింహా రెడ్డి,నూగిల్ల మల్లయ్య,సయ్యద్ మస్రత్,సందనవేణి రాజేందర్,కలవేణి మహేందర్,ఏడేల్లి శంకర్,ముత్యాల నరేష్,ఆర్నూకటీ సంతోష్,కడార్ల శ్రీనివాస్,కట్కూరి సుధాకర్ రెడ్డి,కొమ్ము శ్రీనివాస్,పోల్సాని మల్లేష్,కొమ్ము కర్ణాకర్,కొమ్ము అభిలాష్,చిట్టావేన మోహన్,నల్లగొండ కుమార్,గుర్రం రమేష్,ఏద్దు కుమార్,కోట శరత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేకటరాయుళ్లను పట్టుకున్న పోలీసులు

గొల్లపల్లి జూలై 28 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్సై ఎం. కృష్ణ సాగర్ రెడ్డి పేకాటరాయుళ్లపై దాడి చేసి, పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద 7380 రూపాయలు నాలుగు సెల్ ఫోన్లను సీజ్ చేసి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలో నిషేధిత ఆటలు ఆడడం , ఆటలాడే వారిని ప్రోత్సహించడం చేయరాదని నిషేధిత ఆటలు ఆడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### క్లబ్ ను అమ్మి రిజిస్ట్రేషన్ చేసిన వారిపై
## కఠిన చర్యలు తీసుకోవాలి

**- కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ**

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, జూలై 28 (ప్రజాకలం) :

మెట్ పల్లి పట్టణంలో సుమారు యాభై సంవత్సరాల క్రితం కొంతమంది ఊరి పెద్దమనుషులు, కాంట్రాక్టర్లు, ప్రభుత్వ ఉద్యోగులు ఒక సమూహంగా ఏర్పడి మెట్ పల్లి క్లబ్ పేరిట ఒక పేకాట క్లబ్ ను ఏర్పరిచారని, ప్రస్తుతం ఆ క్లబ్ ను అమ్మి రిజిస్ట్రేషన్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ కోరారు. సోమవారం అందే మారుతి బాపూజీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ



మొదట్లో అది అద్దెభవనంలో కొనసాగిందని, కాలక్రమేణా జూదరులు పెరగడం, అప్పట్లో పెద్దగా ప్రభుత్వ ఆంక్షలు లేకపోవడంతో అట్టి క్లబ్ ఆదాయానికి అడ్డూ అదుపూ లేకుండా పోయిందని తెలిపారు. ఇంతింతై వటుడింతై అన్న చందంగా స్వంత భవన నిర్మాణానికి దాదాపు అర ఎకరం స్థలం కొనుగోలు చేసి అందులో విలాసవంతమైన భవనాన్ని నిర్మించారని, ఆ తర్వాత నూతన భవనం ప్రారంభమైన అనంతరం అట్టి క్లబ్ యొక్క మెంబర్షిప్ కోసం జూదరులు పోటీపడి మరీ వారు అడిగినంత చెల్లించి క్లబ్ సభ్యత్వం తీసుకున్నారన్నారు. సభ్యత్వం తీసుకున్న వారిలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కూడా ఉన్నారని తెలిపారు. ఎంపీ నిధులతో కట్టిన భవానాన్నీ ఎలా కూల్చివేస్తారని, మున్సిపల్ కమిషనర్ ఎలా పర్మిషన్ ఇచ్చారని ప్రశ్నించారు. క్లబ్ స్థలాన్ని అమ్మి రిజిస్ట్రేషన్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అందే మారుతి బాపూజీ కోరారు.

## వార్డుల సమస్యలపై కమిషనర్ కు ఫిర్యాదు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 28 (ప్రజా కలం) కోరుట్ల పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని వార్డుల సమస్య గురించి వివరిస్తూ పరిష్కరించేందుకు కృషి చేయాలని సోమవారం నాడు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కు ఒక వినతి పత్రాన్ని అందించారు. ఆయా వార్డుల సమస్యలను వివరించగా, సానుకూలంగా స్పందించి, తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని కమిషనల్ వాడు నాయకులు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అన్ని వార్డుల నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళల భద్రత ఆన్‌లైన్ మోసాలపై అవగాహన

పెద్దపల్లి,జూలై 28:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

మండలం కొత్తపల్లిలోని జెడ్‌పీహెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థులకు సోమవారం షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించారు.రామగుండం సీపీ ఆదేశాల మేరకు మహిళలు,విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ లావణ్య,షీ టీమ్ సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత,పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు మరియు యాంటీ-డ్రగ్స్ అంశాలపై విద్యార్థులకు కీలక అవగాహన



కల్పించారు.షీ టీమ్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ముఖ్యంగా బస్టాండ్‌లు,ప్రధాన కూడళ్లు,జనసాంద్రత గల ప్రాంతాలు మరియు కళాశాలల వద్ద భద్రతా చర్యలు చేపడుతుందని వారు వివరించారు వేధింపులకు గురైన మహిళలు,విద్యార్థినులు ఏమాత్రం భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయాలని ధైర్యం చెప్పారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని వారు హామీ ఇచ్చారు.అలాగే,సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.అత్యాశకు పోయి సైబర్ క్రైమ్,ఆన్‌లైన్ మోసాలు మరియు లోన్ యాప్‌ల ఉచ్చులో పడవద్దని హెచ్చరించారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే తక్షణమే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.మహిళలకు ఏదైనా ప్రమాదం పొంచి ఉన్నా లేదా బెదిరింపులకు గురైనా వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని ఆమె స్పష్టం చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక,సురేష్, ప్రధానోపాధ్యాయురాలు హెడ్‌మాస్టర్ మాధురి,విద్య కమిటీ చైర్మన్ సతీష్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాకలం

మంగళవారం, జూలై 29, 2025

# 5 రోజుల్లో లక్ష కోట్లకు పైగా సంపద ఆవిరి

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొని ఉంటాయి. ఏ స్టాక్ ఎప్పుడు పెరుగుతుందో ముందుగానే మనం ఊహించలేం. మార్కెట్లపై సరైన అవగాహన ఉన్నప్పుడే.. ఆయా కంపెనీల నుంచి వచ్చే ప్రకటనలు, ప్రణాళికలు, పెట్టుబడి వ్యూహాలు, ఫలితాలు ఇలా ఇవన్నీ స్టాక్ గమనంతో పాటు స్టాక్ మార్కెట్ గమనాన్ని కూడా నిర్దేశిస్తుంటాయి. అందుకే జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి. ఇంకా సరైన సమయంలో సరైన కంపెనీ స్టాక్‌ను నిపుణుల సలహాతో ఎంచుకోవాలి. ఇదే సమయంలో షార్ట్ టర్మ్‌లోనే లాభాలు రావాలని కూర్చోవద్దు. ఓపిక ఉండాలి. దీర్ఘ కాలంలోనే బంపర్ రిటర్న్స్ వస్తుంటాయని నిపుణులు ఎప్పుడూ చెబుతుంటారు.అయితే గత కొంత కాలంగా దేశీయ స్టాక్ మార్కెట్లు నేలచూపులు చూస్తున్నాయి. గత వారం షేర్ మార్కెట్లో గణనీయమైన హెచ్చుతగ్గులు నమోదయ్యాయి. ముఖ్యంగా సెన్సెక్స్ టాప్-10 జాబితాలోని పలు కంపెనీల పెట్టుబడిదారులు నష్టాలను చవిచూశారు. మార్కెట్ విలువ పరంగా దేశంలోనే అతిపెద్ద సంస్థ అయిన ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు టాటా గ్రూప్‌కు చెందిన టీసీఎస్, ఎల్ఐసీ వంటి సంస్థలకు గత వారం నిరాశజనకంగా ముగిసింది. అయితే ఈ పతనంలో రిలయన్స్ పెట్టుబడిదారులు అతిపెద్ద షాక్‌ను చవిచూశారు. కేవలం 5 పని దినాల్లో వారి సంపద రూ.లక్ష కోట్లకు పైగా తగ్గింది.వరుస సెషన్లలో పతనం దిశగానే సాగుతున్నాయి. ఇన్వెస్టర్లు తీవ్ర ఒత్తిడితో ఆయా షేర్లను విక్రయిస్తుండటం కారణంగా స్టాక్స్ పడిపోతుండటంతో పాటు వారు కూడా నష్టాల్ని ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు, కార్పొరేట్ కంపెనీల బలహీనమైన త్రైమాసిక ఫలితాలకు తోడు.. యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ కఠిన నిర్ణయాలు ఇందుకు కారణంగా నిలుస్తున్నాయి.ఇక గత వారం కూడా సూచీలు భారీగానే పడిపోయాయి. బీఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 294.64 పాయింట్లు పడిపోయింది. ఈ క్రమంలోనే చాలా స్టాక్స్ పడిపోగా.. దేశంలో మార్కెట్ విలువ పరంగా టాప్-10 కంపెనీల్లో 6 కంపెనీల విలువనే ఏకంగా రూ. 2.22 లక్షల కోట్లు తగ్గడం గమనార్హం. ఇందులో దిగ్గజ పారిశ్రామిక వేత్త ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ టాప్‌లో ఉంది. రిలయన్స్ సంస్థ ఎం-క్యాప్ 5 రోజుల వ్యవధిలో ఏకంగా రూ. 1.14 లక్షల కోట్లు తగ్గగా ఇప్పుడు అది రూ. 18.83 లక్షల కోట్లకు దిగొచ్చింది.ఆ తర్వాత ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ఉంది. ఇన్ఫీ మార్కెట్ విలువ గత వారం రూ. 29 వేల కోట్లకుపైగా తగ్గగా ప్రస్తుతం ఎం - క్యాప్ రూ. 6.29 లక్షల కోట్లుగా ఉంది. ఇదే సమయంలో ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ. రూ. 23 వేల కోట్ల పతనంతో రూ. 5.60 లక్షల కోట్లకు దిగొచ్చింది. ఇక టీసీఎస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 20 వేల కోట్లు తగ్గి రూ. 11.34 లక్షల కోట్లకు పడిపోయింది. బజాజ్ ఫినాన్స్ ఎం క్యాప్ రూ. 17 వేల కోట్లు తగ్గింది. హిందుస్థాన్ యూనిలివర్ మార్కెట్ విలువ రూ. 17 వేల కోట్లు పడిపోయింది.వీటికి భిన్నంగా మరో 4 కంపెనీల విలువ అమాంతం పెరిగింది. ఫలితాల్లో ఈ కంపెనీలు అంచనాల్ని మించగా.. షేర్లు పెరిగాయి. ఇందులో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ టాప్‌లో నిలిచింది. ఈ బ్యాంక్ మార్కెట్ విలువ రూ. 37 వేల కోట్లు పెరిగి రూ. 15.38 లక్షల కోట్లకు ఎగబాకింది. ఐసీఐసీఐ బ్యాంకు ఎం క్యాప్ రూ. 35 వేల కోట్లు పెరగడంతో రూ. 10.53 లక్షల కోట్లుగా ఉంది. భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ రూ. 20 వేల కోట్లు పెరిగి రూ. 11.04 లక్షల కోట్ల వద్ద ఉంది. అంతకుముందు వారం ఇది మార్కెట్ విలువలో టీసీఎస్‌ను మించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ తగ్గింది. ఎస్బీఐ ఎం - క్యాప్ రూ. 9 వేల కోట్లు పెరిగి రూ. 7.44 లక్షల కోట్లకు చేరింది.స్టాక్ మార్కెట్ లో వచ్చిన పతనం కారణంగా బే స్టాక్ ఎక్స్ఛేంజ్‌ని 30 షేర్ల సెన్సెక్స్ 294.64 పాయింట్ల నష్టాన్ని నమోదు చేసింది. ఈ పరిణామంలో సెన్సెక్స్ టాప్-10లో 6 కంపెనీల మార్కెట్ క్యాప్ సంయుక్తంగా రూ.2.22 లక్షల కోట్ల భారీ పతనాన్ని చవిచూసింది. ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్, టీసీఎస్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్ఐసీ వంటి దిగ్గజ సంస్థలు ఉన్నాయి. అయితే ఈ పతనంలో కూడా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ సహా నాలుగు సెన్సెక్స్ కంపెనీల మార్కెట్ విలువ పెరిగి పెట్టుబడిదారులకు ఊరటనిచ్చింది.గత కొన్ని వారాలుగా దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ మార్కెట్ క్యాప్ తగ్గినప్పటికీ ఇది ఇప్పటికీ దేశంలో అత్యంత విలువైన కంపనీల జాబితాలో నంబర్ 1 స్థానంలో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. దీని తర్వాత వరుసగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, భారతి ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐ, ఇన్ఫోసిస్ , బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్ఐసీ ఉన్నాయి. మార్కెట్ ఒడిదుడుకులు ఉన్నప్పటికీ రిలయన్స్ తన స్థానాన్ని నిలబెట్టుకోవడం విశేషం.

# సీఎంఆర్ ఎఫ్ చెక్కు పంపిణీ

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూలై 28(ప్రజా కలం)

కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి షాకీర్ తన కార్యాలయంలో ఉమతుల్ రషీదా కు లక్ష అరవై వేల సీఎం ఆర్ ఎఫ్ చెక్కు ను సోమవారం మెట్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ నదీమ్ పాల్గొన్నారు.



ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

మంగళవారం, జూలై 29, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి



# ఓటర్లను విభజించే కుట్రను అడ్డుకోవాలి

## - పార్లమెంట్ ముందు ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆందోళన




పెద్దపల్లి,జూలై 28:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఎన్నికల అనంతరం ఓటర్ల జాబితాలను మత,కుల ప్రాతిపదికన వర్గీకరించే స్పెషల్ ఐడెంటిఫికేషన్ రివిజన్ ప్రక్రియపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం పార్లమెంట్ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీతో కలిసి నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ప్రజల అభిప్రాయం లేకుండా,ఎన్నికల తర్వాత ఓటర్లను మత,కుల ప్రాతిపదికన వేరుచేసే ఈ ప్రయత్నం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే కుట్ర అని వంశీకృష్ణ విమర్శించారు.ఇది ఓటర్లను విభజించి,ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని బలహీనపరిచే దుష్ట పన్నాగమని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్లను జాబితాల నుండి తొలగించడం కాదని,వారి గౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వ బాధ్యత అని వంశీకృష్ణ ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం తాము నిరంతరం పోరాడుతామని తెలిపారు.పార్లమెంట్ గేటు ముందు దాదాపు గంటపాటు సాగిన ఈ నిరసనలో కాంగ్రెస్ ఎంపీలు తమ ఓటు హక్కు,పౌర హక్కుల పరిరక్షణ కోసం గళమెత్తారు.

# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

## - సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



మేడిపల్లి జూలై 28 (ప్రజా కలం ప్రతినిధి)

వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మేడిపల్లి కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. మేడిపల్లి గ్రామానికి చెందిన సాంబారి జగదీష్ కుటుంబ సభ్యులకు 60.000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు ప్రభుత్వానికి మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేధారి లాజర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్ సీనియర్ నాయకులు మార్గం నర్సరెడ్డీ ఉరుమడ్ల నర్సయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు మార్గం నవీన్ రాజ్ కుమార్ గౌడ్ చందు తోట రాజేందర్ పోతు అశోక్ బండారి నరేష్ జిన్నా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

## – అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి,జూలై 28:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.గోదావరిఖని ఎన్టీఆర్ నగర్ కు చెందిన సామాజిక కార్యకర్త బి.వంశీ కృష్ణ గోదావరిఖనిలో గల్లీకి ఒక్క బెల్టు షాపు కొనసాగుతుందని,ఆర్టిఐ లో తనకు తప్పుడు సమాచారం అందించారని,మున్సిపల్ కార్పొరేషన్ పర్యాటక కేంద్రాలు పర్మిట్ రూమ్ లు ఉండకూడదు అనే ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా రామగుండం కార్పొరేషన్ పెద్దపల్లి మంథని సుల్తానాబాద్ మున్సిపాలిటీలో వైన్ షాపులకు అనుబంధంగా భారీ విస్తీర్ణంలో పర్మిట్ రూములు ఏర్పాటు చేశారని,బెల్ట్ షాప్ లోను నిర్మూలించడంతోపాటు తప్పుడు సమాచారం అందించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా అబ్కారి శాఖ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రామగుండం నగరం ఇందిరానగర్ కు చెందిన కల్లూరు వెంకటి తనకు తన ఇద్దరు ఆడపిల్లలు పట్టించుకోవడం లేదని,తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవో కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన బృందావన్ కాలనీ వాసులు తమ నివాసాల సమీపంలో ఉన్న రైస్ మిల్స్ బూడిద దుర్వాసన వెదజల్లే పొగను వ్యర్థ జలాలను నిర్లక్ష్యంగా విడుదల చేస్తున్నాయని,దీనివల్ల బృందావన్ కాలనీలో నివసించే ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని,తమ సమస్యకు పరిష్కారం చూపాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మార్పుకు అనుగుణంగా బోధించాలి

## - ట్రినిటీ వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి




పెద్దపల్లి,జూలై 28:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

సామాజిక మార్పును పరిగణలోకి తీసుకొని ఆధునిక మెలకువలతో బోధనలో రాణించాలని విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.పెద్దపల్లి ట్రినిటీ డిఎడ్ కళాశాలలో సోమవారం జరిగిన బిఎడ్ విద్యార్థుల ఓరియంటేషన్ ప్రోగ్రాం ప్రారంభ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి పలు విషయాలు మాట్లాడారు.కళాశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక ప్రక్రియలను నైపుణ్యాలను వెలికితీస్తూ వృత్తినిబద్ధతతో భావి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ట్రినిటీ ఉపాధ్యాయ శిక్షణ కళాశాల తీర్చిదిద్దుతుందని దానికి తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.వృత్తిని భద్రత మాత్రమే కాకుండా ఎన్నో సూచనలతో కూడుకున్న పుస్తకాలను అధ్యయనం చేస్తూ ప్రతిరోజు లైబ్రరీని వినియోగించుకుంటూ ఒక గుణాత్మకమైన విద్యను అందించే దిశలో నిరంతరము తపనతో బోధన మెలకువలను ఉనికిపుచ్చుకోవాలని విద్యార్థులను కోరారు.ఈ వేగవంతమైన జీవితంలో కరికులంతో పాటు సాంకేతిక అంశాలలో కూడా అత్యంత పరిజ్ఞానం అలవర్చుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పరిచయ కార్యక్రమంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ డిఎడ్ బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ లు రెడ్డమ్మ,రజని,బుర్ర తిరుపతి,జైపాల్,హరి తదితరులతోపాటు అధ్యాపకులు దిలీప్ శర్మ,మధుకర్,పి.తిరుపతి,రమేష్, అనురాధ,సుజాత,జ్యోతి,శారద తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ చేస్తుండగా యువకుని వద్ద గంజాయిని పట్టుకున్న పోలీసులు

## - గంజాయి పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఎస్ఐ ఆర్ ఉమాసాగర్




ఎండపల్లి, జూలై 28 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజ కవర్గం వెల్గటూర్ మండలం ముక్కట్ రావుపేట గ్రామ శివారు లో వెల్గటూర్ ఎస్సై ఆర్ ఉమా సాగర్, పోలీస్ సిబ్బంది తో కలసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక్క యువకుడు అనుమాన స్పదంగా కనిపించగా అట్టి వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద నిషేధిత 110 గ్రాముల గంజాయి దొరికినది. అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు యువత ఎలాంటి మత్తు పదార్థాలు, గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిక కాకూ దదు నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాలకు ఎవరైనా వినియో గించిన, సరఫరా చేసిన వారిపై చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోబడును. గంజాయి గురించి ఎలాంటి సమాచారం ఉన్న పోలీసు వారికి తెలుపగలరు వారి వివరాలు గోప్యంగా ఉంచ బడునని ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.

# ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరానికి విశేష ఆదరణ

సుల్తానాబాద్,జూలై 29:(ప్రజాకాలం జిల్లాప్రతినిధి)

సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని గర్రెపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం




విజయవంతంగా నిర్వహించారు.ఈ శిబిరానికి విశేష ఆదరణ లభించింది.రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో జరిగిన ఈ శిబిరంలో ఆసుపత్రి టెక్నీషియన్ ప్రభాకర్ 230 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.వారిలో 39 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించి,వారికి ఉచిత రవాణా,భోజన సదుపాయం కల్పించి కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు,స్థానిక ఎంపీడీవో,మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడానికి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే సూక్తిని గుర్తుచేస్తూ,కళ్ళు శరీరంలో అత్యంత ముఖ్యమైనవని,కంటి సమస్యలను ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా వైద్యుల సలహాలు,సూచనలు పాటించాలని సూచించారు.లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను రోగులతో పాటు స్థానిక ప్రజలు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు,స్థానిక ఎంపీడీవో దివ్య దర్శన్ రావు,మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య,జిల్లా కో-ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్,జూలూరి అశోక్,పూర్వ అధ్యక్షులు గజబింకార్ జగన్,దీకొండ భూమేష్,సభ్యులు పూసాల సాంబమూర్తి,తమ్మనవేణి సతీష్,పిట్టల వెంకటేశం,ఆడెపు సదానందం,పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



గొల్లపల్లి జూలై 28 ప్రజా కలం ప్రతినిధి మండలంలోని గుంజపడుగు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోస్కుల జలంధర్ ఆధ్వర్యంలో గ్రామంలో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. వారూ మాట్లాడుతూ మన గ్రామ అభివృద్ధి కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్ పదవుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలపించాలని బీఆర్ఎస్ ప్రభుత్వంలోఅన్ని పథకాలు విజయవంతంగా పూర్తి చేశామని అడగకముందే ప్రజలకు అన్ని పథకాలు ఇచ్చాం అని ప్రజల బాధ్యతను మన బాధ్యతగా స్వీకరించి ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో మన గ్రామాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి, యువత భవిష్యత్తుకు మళ్లీ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఓటు వేయడం ద్వారా మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చునీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నక్క శంకర్, వెంకట మాధవరావు, బొల్లం రమేష్, ఆవుల సత్యం, కాంపెల్లి హన్మాండ్లు, నేరెళ్ల గంగారెడ్డి, బలభక్తుల కిషన్, చెవుల రవీందర్, బోయబోతు గంగాధర్, ఎర్రవేణి రమేష్, అలిశెట్టి రవి, కందుకూరి సత్తన్న, నల్ల శ్యామ్, రవీందర్ రావు, కోక్క అంజి, ఓరగంటి అశోక్ రావు, గోపాల్ రావు, సత్తన్న, భూమన్న, కందుకూరు చిరంజీవి, జంగిలి సురేష్, బోలిశెట్టి రాజిరెడ్డి, వరద రవి, గోలి గంగారెడ్డి, గంగ రాజ్యం, గోస్కుల రాజన్న, కడబండ వెంకటి, బండి విజయ్, కలకోట సత్యం, వీరస్వామి, బోయపోతు వనిత, కల్లూరి శోభన్, రత్నం, వెంకటేష్, నవ తిరుపతి, అంజన్న, తూర్పాటి రవి, కొత్తూరు రవి, పొలవేణి పోచన్న, సాన లింగన్న ,గాంధీ, రంగు మహిపాల్ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ కార్మిక సదస్సుకు జగిత్యాల జిల్లా నాయకులు

గొల్లపల్లి జూలై 28 ప్రజా కలం ప్రతినిధి

స్విట్జర్లాండ్ లోని జెనీవా కేంద్రంగా పనిచేసే బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ (బిడబ్ల్యుఐ) అనే అంతర్జాతీయ కార్మిక సంఘాల సమాఖ్య భారత విభాగం అనుబంధ సంఘాల వార్షిక సమావేశానికి జగిత్యాల కేంద్రంగా పనిచేస్తున్న ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ కు ఆహ్వానం పలికారు.ఈనెల 29 నుంచి 31 వరకు ఉత్తర్ ప్రదేశ్ లోని ఆగ్రాలో జరిగే బిడబ్ల్యుఐ నేషనల్ విమెన్స్ కమిటీ సమావేశానికి మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, ఇండియన్ అఫిలియేట్స్ కౌన్సిల్ సమావేశానికి సైండ్ల రాజిరెడ్డి లు ప్రవాసి మిత్ర ప్రతినిధులుగా పాల్గొనసున్నారు

### క్లబ్ ఆస్తి విక్రయ ఘటనలో

# ఏడుగురిపై కేసు నమోదు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, జూలై 28 (ప్రజాకలం) : మెట్ పల్లి క్లబ్ ఆస్తి విక్రయ ఘటనలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏడుగురిపై కేసు నమోదు నమోదు చేసినట్లు మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. క్లబ్ ఆస్తిని ఎవరికీ తెలియకుండా క్లబ్ భూములను విక్రయించి ప్రజలను మోసం చేసినారన్న మెట్ పల్లికి చెందిన దొంతుల వెంకటేశ్వర్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏడుగురు వ్యక్తులు చెట్లపల్లి నరేందర్ గౌడ్, గంగుల వివేక్, వేముల కిషన్, దొంతుల సుధాకర్, వేముగంటి భూమేశ్వర్, నీల రాజు, వేముల అశోక్ అను వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యాలయం అభివృద్ధి కి అంబేద్కర్ సంఘ నాయకుల చేయూత

### -500వేల విలువగల పెయింట్స్ అందజేత



(వరంగల్/వర్ధన్నపేట) జులై 28 ప్రజాకలం ప్రతినిది: మన ఊరు మన ఉమ్మడి ల్యాబర్తి గ్రామ పాఠశాల అభివృద్ధి కోసం బత్తిని సురేష్ సలహా మేరకు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాఠశాల అభివృద్ధి కోసం 5000 రూపాయల నగదు పెయింట్ డబ్బాల కొరకు పాఠశాల ప్రధానోపాధ్యాయునికి విరాలంగా అందించారు. ప్రధానోపాధ్యాయుడికి విరాళం అందించే కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు. వారికి వారి కుటుంబసభ్యులకి పేరెంట్స్ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు, తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పాదోన్నతి పొందిన బి పీటర్

### వృత్తికి చేసిన కృషికి ఫలితం దక్కింది - ఏ యస్ ఐ బి.పీటర్

(వరంగల్/వర్ధన్నపేట)జులై 28 ప్రజాకలం ప్రతినిది:




1990 బ్యాచ్ కి చెందిన పీటర్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి విధి నిర్వహణలో భాగంగా పలు స్టేషన్ లలో వృత్తి రీత్యా విధులు నిర్వహించి విధులలో ఎటువంటి వరోదాలు లేకుండా ఉన్నతాధికారుల ప్రశంసలు పొంది కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా, జమిందార్ గా, పదవి భాధ్యతలు స్వీకరించి వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ లో గత కొన్ని సంవత్సరాలు హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వహించి ఈ రోజున అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పాదోన్నతి పొందారు.వరంగల్ సి పి ఆదేశానుసారం జనగాం డి సి పి రాజ మహేంద్ర నాయక్ చేతుల మీదుగా పదోన్నతి పొందినందుకు గాను గర్వంగా ఉందని బి పీటర్ తెలిపారు.పీటర్ వృత్తి లో భాగంగా ఎటువంటి అపోహలు, అవరోదాలకు తావు లేకుండా చేసిన కృషికి తగిన ఫలితం దక్కినందుకుగాను వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## నాణ్యమైన గేదెల సేకరణ జరగాలి

- గేదెల సేకరణలో వేగం పెంచాలి :. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఇందిరా మహిళా డెయిరీ పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జూలై 28(ప్రజా కలం న్యూస్)

ఇందిరా మహిళా డెయిరీ లో భాగంగా లబ్ధిదారులకు అందించనున్న గేదెల నాణ్యతతో ఎటువంటి రాజీ లేదని, ఖచ్చితంగా నాణ్యమైన జాతీ, పాల దిగుబడి ఇచ్చే గేదెల సేకరణ జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.




సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ గేదెల సేకరణ పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరా డెయిరీ ఏర్పాటు, విజయవంత నిర్వహణకు పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నాణ్యమైన గేదెల సేకరణ కు పొరుగు రాష్ట్రం సంతలను అధికారులు సందర్శించి గేదెల లభ్యతను పరిశీలించి వచ్చినట్లు తెలిపారు. మొదటి విడతలో 250 గేదెల సేకరణ వెంటనే చేపట్టాలన్నారు. తుని, ఆలమూరు, తణుకు, ఉండి, కంకిపాడు లో గేదెల సేకరణకుగాను బృందాలను పంపాలన్నారు. ఒక్కో బృందంలో 25 మంది లబ్ధిదారులు, 4 గురు అధికారులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఈ సమీక్ష లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశు సంవర్థక అధికారి డా. పురందర్, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ ఏడి విజయచందర్, ఎఫ్డివో లు మంజుల, వెంకన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ అధికారులు

పాలేరు జూలై 28(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండలం పరిధిలోని సోమవారం చేగోమ్మ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ , మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో యూరియా నిల్వలను ఉంచాలని, రైతుల అవసరాలకు అనుగుణంగా ఉదయం 8 గంటల నుండి ఎరువులను పంపిణీ చేయాలని సూచించారు . ఎరువుల విక్రయాన్ని పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే జరపాలని, రైతు వారీగా యూరియా విక్రయాలను నమోదు చేయాలని , రైతులకు కనపడే విధంగా ఎరువుల నిల్వల వివరాలను తెలుపుతూ స్టాక్ బోర్డును ప్రతిరోజూ ప్రదర్శించాలని తెలియజేశారు.ఎరువుల పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీకృష్ణ, నవీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





### మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజనంలో పురుగులే కాదు...

# తాగే నీటిలో కూడ పురుగులు...

- విద్యార్థుల భవిష్యత్తులో ఆటలాడుకోవడం సరైనది కాదు
- పాఠశాలలో మరోసారి ఇలాంటి ఘటన పునరావృతమైతే శాఖపరమైన చర్యలు తప్పవు
- జిల్లా విద్యాశాఖ అధికారి జీ.రేణుక దేవి





వికారాబాద్ జిల్లా జూలై 28 (ప్రజాకలం ప్రతినిధి)

మధ్యాహ్నం భోజనానికి ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యంలో పురుగులు దర్శనమిచ్చిన సంఘటన నవాబ్ పేట్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో సోమవారం బీజేపీ నాయకుల పరిశీలనలో బయట పడ్డాయి.కేవలం బియ్యంలోనే కాకుండ విద్యార్థులకు అందించే త్రాగునీటిలో కూడా పురుగులు ఉండటం జరిగింది.ఈ సంఘటనపై బీజేపీ నాయకులు మాట్లాడుతూ నవాబుపేట్ మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో పురుగుల బియ్యం,పురుగులు పడ్డ నీళ్లు విద్యార్థులకు పెడుతున్న విషయాన్ని తెలుసుకున్న మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజన బియ్యాన్ని పరిశీలించాడం జరిగిందని చెప్పారు..మధ్యాహ్న భోజన బియ్యం పురుగులే కాకుండా త్రాగే నీటి కుండల్లో పురుగులు ఉండటం కనిపించాయని,ఈ విషయం పై విటమిన్స్ ఉపాధ్యాయులు బషీరమ్మని బీజేపీ వివరణ అడగగా మీకు ఏ విద్యార్థి కంప్లైంట్ ఇచ్చారు,మీరు పాఠశాలలోకి రావడానికి అనుమతి ఉందా అంటూ వారు ఆగ్రహ వ్యక్తం చేయడం జరిగిందని చెప్పారు.పురుగుల అన్నం,నీరు త్రాగి విద్యార్థులకు ఏమైనా అయితే బాధ్యత మీరు వహిస్తారని ఉపాధ్యాయురాలుని అడగటం జరిగిందని అన్నారు.ఇదే విషయాన్ని మండల ఎంఈఓకు ఫోన్ చేసి తెలుపగా మేము నాణ్యత గల బియ్యం ఇస్తున్నాం అక్కడ వంట మనుషులే బియ్యంలో పురుగులు కలుపుతున్నారని చెప్పుకురావడం విడ్డూరంగా ఉందని చెప్పారు.ఒక్క బాధ్యత గల మండల విద్యాధికారి ఇలా చెప్పడం ఏంటని అన్నారు.మండల సంబంధిత శాఖ అధికారులకు విద్యార్థుల ప్రాణాలంటే లెక్క లేదా అని బిజెపి నాయకులు మండిపడ్డారు. పురుగుల బియ్యాన్ని అన్నం వండి పెడుతూ..పురుగులు కలిగిన త్రాగునీరు..ఇస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవాలని నవాబ్ పేట్ ప్రజావాణిలో ఎంపీడిఓకీ బీజేపీ మండల అధ్యక్షులు సింగీతం చంద్రకాంత్, జిల్లా కార్యదర్శి సారా జగన్,ప్రధాన కార్యదర్శి పత్తేపురం ప్రభాకర్ రెడ్డి,శ్రీధర్ రావు,మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి,సంపత్ రాంరెడ్డి,యువమోర్చ అధ్యక్షులు శ్రీహరిగౌడ్ పిర్యాదు చేశారు.

**పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి..**

ఆదర్శ పాఠశాలల్లో పురుగుల బియ్యంతో వండిన అన్నం పెడుతూ పురుగుల త్రాగునీటీనే తాగుతున్నరాని తెలుసుకొని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి నవాబ్ పేట్ విద్యాధికారి అబ్దుల్ రహమాన్, ఎంపీడీఓ అనురాధతో కలిసి ఆదర్శ పాఠశాలను సందర్శించి వంట గదిలో ఉన్న బియ్యాన్ని,త్రాగునీటి కుండాలను,నీటి శుద్ధి యంత్రాలను పరిశీలించారు.బియ్యం నాణ్యతగా పురుగులు ఉన్నప్పుడు తిరిగి పంపించాల్సింది పోయి ఎందుకు పెట్టుకున్నారని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు, వంటగదిలో విద్యుత్ ఎందుకు లేదని,త్రాగునీటి కుండలో నీటిని శుభ్రం చేసుకోవడం తెలియదా అని విటమిన్స్ పర్యవేక్షకురాలు బషీరమ్మ పై మడిపడ్డారు.

పాఠశాలలో నిలువ ఉన్నటువంటి బియ్యాన్ని తిరిగి పంపించాలని విద్యార్థుల భవిష్యత్తులో ఆటలాడుకోవడం సరైనది కాదని హెచ్చరించారు.పాఠశాలకు వచ్చిన వారితో ఎలా మాట్లాడాలో తెలియదా అంటూ ఆగ్రహ వ్యక్తం చేశారు.పాఠశాలలో మరోసారి ఇలాంటి ఘటన పునరావృతమైతే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.


### బీఎన్ఎస్ఎస్ యాక్ట్ లో ముందస్తు

# నోటీసులు లేకుండానే అరెస్ట్ చేయాలి

- ఇందుకోసం సెక్షన్ 35(3)ని సవరించాలి
- గృహహింస, వరకట్న వేధింపులు, సైబర్ కేసుల్లో నేరస్తులపై తక్షణ చర్యలు ఉండాలి
- లోక్ సభ లో 377 నిబంధన కింద ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- న్యాయం ఆలస్యమైతే. న్యాయం నిరాకరించబడటమే అని వ్యాఖ్య

ఖమ్మం జూలై 28(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీ ఎన్ఎస్ఎస్ ) –2023 యాక్ట్ లో నిందితులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే.. వెంటనే అరెస్టులు చేపట్టేలా. సెక్షన్ 35(3)ని సవరించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా సోమవారం 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతానికి..సెక్షన్ 498A వంటి తీవ్రమైన నాన్–బెయిలబుల్ కేసులతో సహా 7 సంవత్సరాల వరకు శిక్షార్హమైన అన్ని కాగ్నిజబుల్ నేరాలలో పోలీసులు ముందస్తు అరెస్టు నోటీసు జారీ చేయాలని బీఎన్ఎస్ఎస్ యాక్ట్ నిర్దేశిస్తుందని తెలిపారు.



బాధిత మహిళలు, పిల్లలకు అన్యాయం జరగనీయెుద్దు.

ఈ నిబంధన దుర్వినియోగాన్ని నిరోధించడానికి ఉద్దేశించినప్పటికీ, నిజమైన బాధితులకు, ముఖ్యంగా మహిళలు, పిల్లలకు అన్యాయం జరుగుతోందని ఎంపీ రఘురాం రెడ్డి పేర్కొన్నారు. నోటీసులతో సమయం ఇవ్వడం వల్ల నిందితులు..బాధితులను బెదిరించడానికి, సాక్ష్యాలను నాశనం చేయడానికి, అరెస్టు నుండి తప్పించుకోవడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సెక్షన్ 173(3) కింద 14 రోజుల ప్రాథమిక విచారణ తర్వాత కూడా, తక్షణ చర్య తీసుకోబడదని..గృహ హింస, వరకట్న వేధింపులు, సైబర్ నేరాల బాధితులపై సకాలంలో చర్యలు తీసుకోవాలని తెలిపారు.

గతంలో బిహార్ కు చెందిన అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు సత్వర అరెస్టులపై హెచ్చరించిందని కానీ.. అన్ని సంఘటనల్లో నేరస్తులకు సమయం ఇవ్వడం సరికాదని చెప్పారు.

సెక్షన్ 35(3) ను ఈ కింది విధంగా సవరించాలని.ఎంపీ రఘురాం రెడ్డి కోరారు.

1. మహిళలు, పిల్లలు మరియు ప్రజా భద్రతకు సంబంధించిన కేసులను మినహాయించండి.
2. నిందితులను వెంటనే మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడానికి పోలీసులను అనుమతించండి.
3. అటువంటి సందర్భాలలో ఫిర్యాదు వచ్చిన వెంటనే నోటీసును అందించడానికి, అరెస్టులకు అనుమతి ఇవ్వండి.

న్యాయం ఆలస్యమయితే న్యాయం నిరాకరించబడడమే. బాధితులను రక్షించడానికి, చట్ట నియమాలను నిలబెట్టడానికి ఈ సవరణ చాలా ముఖ్యమైనది.

## ఇసుక లారీలు వల్ల ధ్వంసం అయిన రోడ్లను మరమ్మత్తులు చేయాలి

- ఇసుక రీచ్ యజమానులతో లాలూచీ పడుతున్న అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు
- తక్షణమే ఇసుక లారీలను నిలుపుదల చేయాలి - ఇసుక లారీల ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలి
- సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, జూలై 28:

ఇసుక లారీలువల్ల ధ్వంసమైన రోడ్లను మరమ్మతులు చేయాలని, అధికార ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు ఇసుక రీచ్ యజమానులతో లాలూచీ పడుతూ భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిని తుంగలో తొక్కుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, కారం పుల్లయ్య లు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇసుక లారీల వల్ల ధ్వంసం అవుతున్న రోడ్లు మరమ్మత్తులు చేయాలని, నియోజవర్గంలోని ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వీడాలని కోరుతూ భద్రాచలం బ్రిడ్జి సెంటర్లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లో దుమ్ముగూడెం, చర్ల,వెంకటాపురం మండలాల్లో అధికార,ప్రతిపక్ష పార్టీల నేతల అండ దండలతో నిర్వహిస్తున్న ఇసుకరీచుల కారణంగా నియోజకవర్గంలోని రోడ్లు మొత్తం ధ్వంసం అవుతున్నాయని ఈ సమస్య పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అనేకమార్లు స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని అన్నారు. ఇసుక లారీలు వందల సంఖ్యలో



ప్రయాణం చేయడం వల్ల రోడ్లపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. తక్షణమే ప్రభుత్వం రోడ్లు మరమ్మత్తులు చేయడం కోసం నిధులు కేటాయించి రోడ్లు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఇసుకరీచుల కారణంగా దెబ్బతింటున్న నియోజకవర్గం అభివృద్ధి పట్ల అధికార ప్రతిపక్ష నాయకులు కళ్ళు తెరవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ డి సీత లక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి అజయ్ కుమార్ భూపేంద్ర యు జ్యోతి, బి కుసుమ, ఎస్ డి ఫిరోజ్, నకరికంటి నాగరాజు, డి రాఘవయ్య,కనక శ్రీ,కుంజ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా సమితి అధ్యక్షులు పల్లె. సతీష్ ను మర్యాద పూర్వకంగా కలసిన ఆటో యూనియన్ జే ఏసీ కమిటీ సభ్యులు



:ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, జూలై 28:

భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి ఆటో సమితి అధ్యక్షులు గా యూనియన్ జేఏసీ పల్లె. సతీష్ సభ్యులను మర్యాద పూర్వకంగా కలసిన భద్రాచలం ఆటో యూనియన్ జే ఏ సీ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఎన్నికైన యువ న్యాయవాది సాధన పల్లె సతీష్ గారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆటో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో పట్టణ జేఏసీ నాయకులు మర్మం శంకర్ జేఏసీ ప్రెసిడెంట్, షేక్ పాషా, గౌతమి అడ్డా ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కుమ్మరపల్లి శ్రీను, వైయస్ ప్రెసిడెంట్ చల్ల సుధాకర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## 2006,2007, 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### గతం నాటి స్మృతులను నెమరు వేసుకున్న విద్యార్థులు

రాజేంద్రనగర్, జులై 28,(ప్రజా కలం)

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006–2007 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పూర్వ విద్యార్థులు అంతా పాఠశాల ప్రాంగణంలో ఒకే చోట కలిసి గతం నాటి స్మృతులను నెమరు వేసుకొని ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.విద్యార్థులంతా ఒకే చోట కలవడంతో పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణంలా కనిపించింది. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు నిరంజన్, కృష్ణమూర్తి, ప్రసన్న లక్ష్మి, ఇస్మాయిల్, శైలజ, జంగా చారి, కిషన్, లవలక్ష్మి, జయశ్రీ, గణేష్, చారి, విజయలక్ష్మి, యాదయ్య, ఆయమ్ములు, తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జులై 28:

నిజామాబాదు పట్టణం లోని మారుతీ నగర్ లో నిర్వహించిన "వన మహోత్సవం" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటిన ప్రభుత్వ సలహా దారులు మహమ్మద్ అలీ షబ్బీర్. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చదనంతో ముస్తాబుచేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభమైంది. ప్రకృతి పరిరక్షణకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ సారి మరింత విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యత సాధించాలనే సంకల్పంతో ముందడుగు వేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,అటవీ శాఖ జిల్లా అధికారి నిఖిత, గ్రంథాలయ చైర్మన్ రాజి రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు, అడిషనల్ కలెక్టర్ అంకిత్, మున్సిపల్ కమీషనర్ దిలీప్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాల మహానాడు మండల అధ్యక్షుడికి సన్మానం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జులై 28:

ఆలూర్ మండల మాల మహానాడు అధ్యక్షుడిగా ఇటీవలే ఎన్నికైన అగ్గు క్రాంతికి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నిజామాబాదు జిల్లా అధ్యక్షులు మరియు ఆర్మూర్ మాజీ శాసన సభ్యులు జీవనరెడ్డి స్వయంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.తరువాత మాట్లాడుతూ కొత్త అధ్యక్షుడి



నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చిన్నరెడ్డి, మాజీ ఆలూర్ సర్పంచ్ కళ్లెం మోహన్,మాజీ ఎంపీటీ మార్కంటి మల్లేష్, ఆలూర్ పిఎసిఎస్ ఛైర్మెన్ శ్రీనివాస్, చింటూ,బంజ జాన్, మోతె నారాయణ,మల్లయ్య మరియు నాయకులు మాల మహానాడు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాంగ్ రూట్లో వాహనాలు నడపడం ప్రమాదకరం ఎస్సై మధుసూదన్ రెడ్డి

ప్రజా కలం ప్రతినిధి సంగారెడ్డి జూలై 28 కల్లేరు మండలం బాచేపల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో నేషనల్ హైవే అథారిటీ మేనేజర్ మొయినుద్దీన్ వారి స్టాఫ్ తో కలసి రోడ్ భద్రత గురించి అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది



యస్ ఐ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాంగ్ రూట్ లో వాహనాలు నడపకూడదని మైనర్ డ్రైవింగ్ చేయడం గానీ, డ్రంకన్ డ్రైవ్ చేస్తే వాహనాలను సీజ్ చేసి ,కేసు నమోదు చేయడం జరుగుతుందని , ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని,ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ప్రతి వాహనం కి ఇన్సూరెన్స్ తప్ప కుండా ఉండాలని ధ్రువపత్రాలు లేనియెడల జరిమానాలు విధించడం జరుగుతుందని చెప్పారు

## శాంతినగర్ లక్ష్మీనగర్ కాలనీలలో పర్యటించిన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

మహేశ్వరం, జులై 28,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 31వ డివిజన్ శాంతినగర్, లక్ష్మీనగర్ కాలనీలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పర్యటిం చారు.



కాలని సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ మేయర్ అధికారులకు సమస్య లను పరిష్క రించాలని సూచిం చారు. అనంతరం బడంగ్ పేట్ బాలాపూర్ రోడ్డు అధ్వా నంగా మారడంతో అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.

బీటీ రోడ్డు పూర్తిగా చెడి పోవడంతో వాహన దారులకు ఇబ్బందులు పడుతున్నారని త్వరగా ఆ గుంతలు పూడ్చి రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ వెంకన్న, ఏఈఈ హరీష్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, శ్రీనివాస్ గుప్తా, గిరి ముదిరాజ్, శివ కుమార్ కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీని చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనిదే

### మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



మహేశ్వరం, జులై 28,(ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మక నిర్ణయం ద్వారా పేద ప్రజలందరికీ నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 12 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా మొదటిసారిగా పెద్ద ఎత్తున రేషన్ కార్డుల పంపిణీని చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈ సందర్భంగా అమలు చేస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, మంత్రి నల్లమద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్తగా వచ్చిన కార్డులతో కలిపి రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుదారుల సంఖ్య 95.56 లక్షలకు చేరుకుందని, 3.09 కోట్లకు పైగా లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ దార్శనికత నుండి ప్రేరణ పొందిన ఈ పథకం నిజమైన సంక్షేమాన్ని ప్రతీక అని అన్నారు. గతంలో కేంద్రంలో ఉన్న యుపీఏ ప్రభుత్వం ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని ఆమోదించి పేదప్రజలకు భరోసా ఇచ్చిందని అన్నారు. దీని ద్వారా ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ తన జనాభాలో 80% మందికి ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం పూర్తిగా ఉచితంగా అందించే రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. అటువంటి సన్నబియ్యం పేదలకు ఎంతో సంతోషముగా, ఆత్మ గౌరవంతో లబ్దిపొందున్నారని ఆమె అన్నారు.

## ఘనంగా శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



గజ్వేల్:28 జూలై 2025 (ప్రజా కలం ప్రతినిధి) గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామంలో భక్తులందరి సహకారంతో నిర్మించిన పూర్వ కాలం నుండి ఎంతో ప్రసిద్ధి చెందిన మహిమాన్వితమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు బెజగమ శ్రీ విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరిగాయి.సాయి భార్గవ శర్మ నిర్వహణలో మొదటగా గణపతి పూజ,ఆంజనేయ స్వామి వారికి పంచామృతలతో అభిషేకం, చేయడం జరిగింది.తదుపరి హోమ గుండా కార్యక్రమం నిర్వహించి పూర్ణాహుతితో కార్యక్రమాలు దిగ్విజయంగా ముగిసిన తర్వాత భక్తులందరికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేయడం జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఆంజనేయ స్వామి దేవయలమునకు గతంలో తొగుట పీఠాధిపతి మాధవనంద స్వామిజీ చేతులమీదుగా ఈ గుడి నిర్మాణం చేపట్టినా విషయాన్ని గుర్తు చేశారు.ఎంతో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ పూజ కార్యక్రమలు సోమవారం నిర్వహించడం జరిగింది అన్నారు.ఇట్టి కార్యక్రమల నిర్వహణకు గాను సహకారాన్ని అందించిన భక్తులకు కృపకటాక్ష్యాలు లభించాలని అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో విరాజిల్లేలా చూడాలని శ్రీ వీరంజనేయా స్వామి వారిని వేడుకుంటూ అందరికి ధన్యవాదాలు తెల్పుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుదర్శన్,చాడ శ్రీనివాస్ రెడ్డి, ఊదేం కృష్ణ రెడ్డి,రమేష్ గౌడ్, అహ్మద్,నిజామోద్దీన్,మల్లేశం గౌడ్, కుమార్ గౌడ్,కొండల్ రెడ్డి,స్వామి, తోట చంద్రశేఖర్,తోట సంతోష్, శ్రీనివాస్ చారి,మరియు భక్త బృందం,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం

### శ్రావణమాసం మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు



గజ్వేల్:28 జూలై 2025 (ప్రజా కలం ప్రతినిధి ) గజ్వేల్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం పూజలు వైభవంగా నిర్వహిస్తు న్నారు.సోమవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాస చార్యులు మాట్లాడుతూ కలియుగ వైకుంఠ వాసుడు శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలతో అందరూ బాగుం డాలని శ్రావణమాసం సందర్భంగా ఆలయంలో ప్రతిరోజు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వామివారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుం దని స్వామివారి కళ్యాణంలో కూర్చునే జంటలు ఆలయ కమిటీ ని సంప్రదించవచ్చు అని, శ్రావణమా సంలో స్వామివారిని పూజిస్తే పుణ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భం గా భక్తులు స్వామివారి కళ్యాణం నిర్వహించి స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.

శ్రావణమాసం నెల రోజులు ప్రతిరోజు స్వామి వారి కళ్యాణం ఉ ంటుందని అన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్: విరూపాక శ్రీనివాస్ రెడ్డి




గజ్వేల్ నియోజవర్గం:28 జూలై 2025 ( ప్రజా కలం ప్రతినిధి ) గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ విరూపాక శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సాధ్యమని, నిరుపేదలకు అండగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముందు వరుసలో ఉందని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రతీ కార్యకర్త పనిచేసి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో స్థానిక ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేసి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక ఇలాంటి ప్రచారాలకు పాల్పడుతున్నారని,మరొకసారి మా నాయకుడు అయినటువంటి నర్సారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి,మాజీ ఎంపీటీసీ రవీందర్, బొప్పాయి పల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ ఉ పేందర్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు నెంబర్ ప్లేట్లపై కార్పొరేటర్ గా ఉండడంపై బడంపేట్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్

మహేశ్వరం, జులై 28,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజవర్గం లోని బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పదవి కాలం ముగిసిన వాహనాలకు నెంబర్ ప్లేట్లపై కార్పొరేటర్ గా ఉ ండడంపై కమిషనర్ గారికి మహేశ్వరం నియోజవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



వల్లపు సుభాన్ యాదవ్ తరపున వినత పత్రం ఇవ్వడం జరిగింది. బడంగ్పేట్ నగరపాలక సంస్థ పాలకవర్గం ముగిసి ఆరు నెలలు కావస్తుంది. గతంలో కార్పొరేటర్ గా కొనసాగిన వ్యక్తులు ఇప్పటికీ తమ వాహనాల నెంబర్ ప్లేట్లపై కార్పొరేటర్ అనే పదాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికే తామే కార్పొరేటర్ అనుకుంటూ స్థానికంగా వారు అధికారులను చలాయిస్తున్నారు ఈ విషయంపై స్పందించి వాహనాల నెంబర్ ప్లేట్లపై కార్పొరేటర్ అనే పదాన్ని తొలగించడం తోపాటు ఆయా డివిజన్లో అధికారుల పాలన కొనసాగేలా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నామని లేని పక్షంలో ఆయా సంబంధించిన డివిజన్లో కార్పొరేట్లపై పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, వరుణ్ రెడ్డి, నరసమ్మ, భాస్కర్, వెంకటేష్, శివ, నర్సింగ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ మద్యపాన నిషేధం చేసే విదంగా చర్యలు తీసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ ప్రతిమ సింగ్ కు వినతి పత్రం అందజేసిన గ్రామ పెద్దలు కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి

మహేశ్వరం, జులై 28,(ప్రజా కలం)

రంగారెడ్డి కలెక్టర్ వారి కార్యాలయం ప్రజావాణి లో జాయింట్ కలెక్టర్ ప్రతిమ సింగ్ కి లేమూర్ గ్రామం లో సంపూర్ణ మద్యపాన నిషేధం చేసే విదంగా



చర్యలు తీసుకోవాలని గ్రామ పెద్దలు యువతీ యువకులు అందరం నిర్ణయించడం జరిగిందని గ్రామంలోని బెల్ట్ షాప్ల వారి అందరికి తిరిగి చెప్పడం జరిగింది. ఐనా కానీ బెల్ట్ షాప్ వాళ్ళు వినకుండ అమ్ముతున్నారని వెంటనే బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగింది.కలెక్టర్ అబ్కారి సూపరిండెంట్ కి బెల్ట్ షాప్ లో మందు అమ్మకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి,మంచాల భాస్కర్,గుల్వి మహిపాల్,డప్పు మహేందర్ గంగరి నర్సింహా, గంగరి గణేష్, పులి వెంకటేష్,డప్పు కరుణాకర్, మంచాల సంజీవ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంటికే కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

### ఇందిరమ్మ కమిటీలు కొత్త రేషన్ కార్డులను అందజేయాలి

### 10ఏళ్లల్లో ఒక్క ఇల్లు, రేషన్ కార్డు బిఆర్ఎస్ ఇవ్వలేదు

మహేశ్వరం, జులై 28,(ప్రజా కలం)

రేషన్ కార్డుల్లో పేర్ల సవరణలు, పుట్టిన పిల్లల పేర్ల నమోదుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం కల్పించిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డులను ఈరోజు నుంచి జారీ చేస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీలు ఇంటి ఇంటికీ వెళ్లి ఇవ్వాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతీ ఒక్కరికీ నాణ్యమైన సన్నబియ్యం ఇవ్వటం జరుగుతుందని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికీ చేరేలా సోషల్ మీడియా, ప్రధాన మీడియాను వినియోగించి అర్హులకు, లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కేఎల్ఆర్ అన్నారు. 10ఏళ్లల్లో కనీసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. లబ్ధిదారులకు నేరుగా ఇంటికి వచ్చి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు. గులాబీ దొంగలకు ఇచ్చినట్లు లంచాలు ఏ ఒక్కరికీ ఇవ్వొద్దని లక్ష్మారెడ్డి నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.





## కన్నుల పండగల్ విద్యార్థి నాయకులకు బడ్జిలా ప్రదానోత్సవం

కంటోన్మెంట్: జులై 28 ప్రజాకలం ప్రతినిధి

కంటోన్మెంట్ కారా?నాలోని శ్రీ చైతన్య స్కూల్ లో అధికార ప్రదానోత్సవం ఉత్సాహ భరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాలు పెట్టుకోవాలని అందుకు తగిన విధంగా ప్రణాళికతో పనిచేస్తూ ముందుకు సాగితే ఉన్నత శిఖరాలు చేరుతారని తెలిపారు. స్వామి వివేకానంద్ వంటి మహానుభావుల నుంచి ప్రేరణ పొందాలని, నాయకత్వ గుణాలు, క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం, ఆత్మవిశ్వాసం వంటి విలువలతో జీవితంతో ఎదిగి సమాజ సేవలో నిలువాలని హితవు ఫలికారు. విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు.అనంతరం ఎన్నికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జిలు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ ఎల్. మధు బాబు,ప్రిన్సిపాల్ డి. రాధిక, డీన్ కె. కృష్ణం రాజు, హిమబిందు సింగ్, ప్రైమరీ ఇన్‌చార్జ్ రజ్ని సరినా పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జులై 28,(ప్రజా కలం)

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రూ. 1.40 కోట్ల అభివృద్ధి పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ సర్కిల్-11 పరిధిలోని అత్తాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ గారు ఈరోజు పలు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ. 1.40 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా తేజస్వినగర్, లక్ష్మీ నగర్, రెడ్డి బస్తీ మరియు సిక్ చావని ప్రాంతాలలో రూ. 91 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్ మరియు ప్యాచ్ వర్క్‌లకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, అత్తాపూర్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో రూ. 49 లక్షల వ్యయంతో యూజీడీ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు కూడా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల దీర్ఘకాల డిమాండ్లను నెరవేరుస్తూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులన్నీ పూర్తయితే స్థానికులకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా యూజీడీ పనులు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అభివృద్ధి పనులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఎంతగానో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు ఆయా కాలనీల నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బి.ఎన్.రెడ్డి నగర్ లో ఘనంగా వైబ్ ఫ్యాషన్ స్టోర్ ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించిన కార్పొరేటర్

బి.ఎన్.రెడ్డి, జూలై 28(ప్రజా కలం)

బి.ఎన్.రెడ్డి నగర్, బి.డి.రెడ్డి గార్డెన్ లేన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వైబ్ ఫ్యాషన్ స్టోర్ కి స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యజమాని వినోద్ రెడ్డి తో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. యువత ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదిరి చూడకుండా స్వయం ఉపాధి ఎంచుకొని దానిలో రాణించాలని సూచించారు. వారు ఆర్థికంగా ఎదుగుతూ మరిన్ని స్టోర్స్ ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు.పెద్ద, పెద్ద మాల్స్ లో లభించే దుస్తులు ఇక్కడ తక్కువ ధరలకే వున్నాయని, కాలనీ వాసులు ముఖ్యంగా యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలిని తెలిపారు.అనంతరం యువ నిర్వాహకుడిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు కుటుంబ సభ్యులు, బందు మిత్రులు పాల్గొన్నారు.




### ఎస్సీ కులాల రోస్టర్ పాయింట్లు సవరించే వరకు

# ఉద్యోగ నోటిఫికేషన్లు నిలిపేయండి

### మాల మహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్ డిమాండ్




సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జూలై 28. మాలమహానాడు పిలుపులో భాగంగా రోస్టర్ పాయింట్ల కేటాయింపులో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు సిద్దిపేట జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం అందజేశాం మాల మహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు సూచనలు పాటించకుండా సరైన ఎంపరికల్ డేటా లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణ వల్ల మాలలు విద్య ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నారని గ్రూప్-3 లో మాలలతో పాటు మరో 25 కులాలకు అన్యాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రోస్టర్ విధానాన్ని సవరించి ప్రభుత్వం గ్రూప్ 3 లోని కులాలకు న్యాయం జరిగేలా చూడాలని జంజీరపు ఎల్లేష్ డిమాండ్ చేశారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా గ్రూప్ త్రీ కి కేటాయించబడలేదంటే మాలలపై ప్రభుత్వం ఏ స్థాయిలో కుట్ర చేసిందో అర్థమవుతుందని, మాల మాల అనుబంధ కులాలకు 5 శాతం అవకాశాలు దక్కేలా రోస్టర్ పాయింట్లు సవరించేంత వరకు అన్ని ఉద్యోగనోటిఫికేషన్లు నిలిపివేయాలని జంజీరపు ఎల్లేష్ డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన 15% విద్య ఉద్యోగ అవకాశాలలో మాలలను ఐదు శాతానికి పరిమితం చేయడంతో పాటు 22 ,41 వ రోస్టర్ పాయింట్లు కేటాయించడం ద్వారా ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వం మాలలను అణచివేసే కుట్ర చేసిందని, ప్రస్తుత రోస్టర్ పాయింట్ల కేటాయింపులో సవరణలు చేసి మాల అనుబంధ కులాలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని మంత్రివర్గాన్ని కోరుచున్నాము అని జంజీరపు ఎల్లేష్ పేర్కొన్నారు. ఇటీవల ప్రకటించిన డెంటల్ అసిస్టెంట్ సర్జన్ ఉద్యోగాల్లో ఎస్సీలకు 10 ఉద్యోగాలు కేటాయిస్తే 15 శాతంలో 5 శాతంగా ఉన్న గ్రూప్ 3 కి మూడు ఉద్యోగాలు దక్కవలసి ఉండగా కేవలం ఒక ఉద్యోగం మాత్రవే కేటాయించడం జరిగిందని అదేవిధంగా శాతవాహన యూనివర్సిటీలో ఎస్సీలకు 6 ఉద్యోగాలు ప్రకటించగా ఐదు శాతం గా ఉన్న గ్రూప్ 3 కి రెండు ఉద్యోగాలు రావాల్సి ఉండగా ఒక్క ఉద్యోగం కూడా కేటాయించబడలేదని. ఇదేనా రాహుల్ గాంధీ కోరుకునే సామాజిక న్యాయమని ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మల విజయ్, సిద్దిపేట జిల్లా ప్రచార కార్యదర్శి గుడిసెల దేవదాస్ పట్టణ అధ్యక్షులు మొక్క బాబు మండల నాయకులు పాకనాటి సునీల్ కుమార్, గజ్వేల్ నాయకులు మంకిడి ప్రభాకర్ శ్రీనివాస్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతుల అరిగోస

### - స్థానిక సంస్థ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి..
### -ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేయాలి
### -బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ఇప్ప దయాకర్



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జూలై 28. కాంగ్రెస్ పాలనలో ప్రజలు రైతులు హరిగోస పడుతున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ఇప్ప దయాకర్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిపోతున్న అమలు చేయకపోవడం ప్రజలు ప్రభుత్వ పనితీరుపై అసహ్యించుకుంటున్నట్లు పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ప్రజల హృదయాలను గెలుచుకుందని, మోసపూర ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. సొంత పార్టీలోని మంత్రులకు ఎమ్మెల్యేలకు సమన్వయం లేకపోవడం వలన రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు. నీళు ,, నిధులు, నియామకాలపై తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించుకొని పది సంవత్సరాలు కెసిఆర్ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలన వచ్చినప్పటి నుంచి రైతులకు ప్రజలకు కష్టాలు తప్పడం లేదని. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీనీ భూస్థాపితం చేయాల్సిన అవసరం ప్రజలకు ఉందని, ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన గులాబీ జెండా వైపు ప్రజలు ఉండి విజయపదలో నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్‌గా బచ్చలికూర క్రాంతి కిరణ్ మాదిగ నియామకం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జూలై 28 (ప్రజాకలం ప్రతినిధి) :

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎంఆర్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) సోషల్ మీడియా విభాగానికి కొత్త ఇంచార్జ్‌ను నియమించారు. జిల్లా పరిధిలో ఎంఆర్పీఎస్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి చేరవేయడంలో సోషల్ మీడియా పాత్ర ఎంతో కీలకమైనదిగా భావించిన సంస్థ, ఈ బాధ్యతలను బచ్చలికూర క్రాంతి కిరణ్ మాదిగకు అప్పగించింది. జిల్లాలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని నిత్యం సామాజిక మాధ్యమాల్లో ప్రజల్లోకి చేరవేయడమే లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు సంస్థ వెల్లడించింది. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ జిల్లా జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ, క్రాంతి కిరణ్ మాదిగ సామాజిక మాధ్యమాల్లో అనుభవం, ఉద్యమంపై ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని ఈ బాధ్యతలు అప్పగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ్ రావు మాదిగ జిల్లా ఇంచార్జ్ , ముంద్రాతి అరుణ్ మాదిగ జిల్లా కో ఇంచార్జ్ , కేశపాగా రాంచందర్ మాదిగ జిల్లా అధ్యక్షులు, పంగ ప్రణయ్ మాదిగ ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.




## ప్రైవేట్ ఆసుపత్రులను నిత్యం తనిఖీలు చెయ్యాలి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలను మోసం చేస్తున్నాయని, ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, లాలూచి పడటం వల్లనే హైదరాబాద్ సృష్టి ఫర్టిలైటీ సెంటర్లో మోసం జరిగిందని ఇప్పటికైన ఇలాంటి సంఘటన్లు పునరావృతం కాకుండా అధికారులు నిత్యం తనిఖీ చేయాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి కే.ఉమామహేష్ పేర్కొన్నారు. సోమవారం ఈ సందర్భంగా షాపూర్ నగర్ సమావేశంలో మాట్లాడుతూ... హైదరాబాద్ సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకులు ఐవిఎఫ్ మరియు టెస్ట్ ట్యూబ్ పేరుతో పిల్లలు పుట్టిస్తామని అమాయక దంపతులు మోసం చేసి వేరే వారి డీఎన్ఏతో సరోగసి ద్వారా పిల్లలను పుట్టించడం జరిగిందని, దీనికి సుమారు 30 లక్షలను వసూలు చేసి బాబు పుట్టాక ఆ బాబు యొక్క డిఎన్ఏ ఆ దంపతుల డిఎన్ఏ కాదని తెలిసి అప్పుడు ఆ దంపతులతో మోసపోయామని గ్రహించేంత వరకు ఆసుపత్రి నిర్వాహకులు చెప్పక పోవడం సిగ్గుచేటని విమర్శించారు. గతంలో కూడా ఇలాగే చేసినా తుతూ మంత్రం చర్యలు వల్ల ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని, వారి ఆసుపత్రులను సీజ్ చెయ్యడమే కాకుండా వారి డాక్టరేట్ ను రద్దు చేసి మరోసారి ప్రాక్టీస్ చెయ్యకుండా నిషేదించాలని డిమాండ్ చేశారు.

ఈ ఒక్క ఆసుపత్రిలోనే కాకుండా అనేక ఆసుపత్రిలో జరుగుతున్నాయేమోనని అనుమానం ఉన్నదని అన్ని ఆసుపత్రులపై అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ నిఘాను పెంచాలని కోరారు. ఈసమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.ఏసురత్నం, మండల కార్యదర్శులు కే.స్వామి, పి.శ్రీనివాస్, ఏఐటీయూసీ కార్యదర్శి వి.శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరసింహారెడ్డి, ఆశీ యాదయ్య లు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.



వలిగొండ జూలై 28 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన గుడిసె పద్మ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరితమైన ఈమెకు తన చిన్ననాటి స్నేహితులు,తనతో కలిసి చదువుకున్న 2004-05 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు బాధితురాలి వైద్య చికిత్సకు స్నేహితులు సమకూర్చిన 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం బాధితురాలికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న స్నేహితురాలికి భవిష్యత్లో అండగా ఉంటామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో యంపాల జాన్ రెడ్డి,మల్లేశం,కొమ్ము వెంకటేష్, ఎస్క చాంద్పాషా,సరిత, రజియా,ధనలక్ష్మీ, మమత, లలిత,తదితర చిన్ననాటి స్నేహితులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి:కొలన్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లో మైనారిటీ సోదరులకు నూతన పీర్ల మస్జిద్ దాత వైస్ ఎంపీపీ కొలన్



కృష్ణారెడ్డి ఈద్గా భూమి పూజ కార్యక్రమం సందర్బంగా మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం మైనారిటీ సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో మైనార్టీల స్థితిగతులపై కలిసి పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నందిగామ సత్యనారాయణ, కాసాని వీరేష్, కాసాని సుధాకర్, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, మండల మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ కలీల్ ఖాన్, ఎన్ఎంసి మైనారిటీ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ షకీల్, సయ్యద్ ఫారూఖ్, సయ్యద్ షకీల్, సయ్యద్ సలీమ్, సయ్యద్ అక్బర్, మొహమ్మద్ . ఖాజా, మొహమ్మద్ చాంద్ పాషా పాల్గొన్నారు.



## "లిటిల్ స్టార్" చిల్డ్రన్స్ క్లినిక్ ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్


ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 132 – జీడిమెట్ల డివిజన్ పైప్ లైన్ రోడ్ కోణార్క్ హాస్పిటల్ సమీపంలో డాక్టర్ జే.వికాస్ రెడ్డి, డాక్టర్ శివానిల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ స్టార్ చిల్డ్రన్ క్లినిక్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన హాస్పిటల్ ఏర్పాటు ఎంతో అవసరమన్నారు. ఈ ప్రాంతంలో పిల్లలకు ప్రత్యేక ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణుయాదవ్, డివిజన్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నాగేష్, ఎల్లాగౌడ్, పులి మహేష్, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన జి.నర్సయ్య, జరిపేటి బ్రమేశ్వర్, వీర్ల సువర్ణ, జాలిం పవన్, యండి బషీరుద్దీన్, నక్క సురేష్ బాబు, కారల కాంత, నగల నాగమణి, జయలక్ష్మి, సంపంగి బాలమణి, టేకులపల్లి అశోక్ గౌడ్ గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి సోమవారం తన నివాసం వద్ద 5 లక్షల రూపాయల సిఎంఆర్అఫ్ చెక్కులు పంపిణి చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...

సిఎంఆర్అఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్అఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్అఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్దిదారుని చిరరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిలుస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## డెలివరీ బాయ్ పై దాడి కేసులో ముగ్గురు నిందితులకు అరెస్టు రిమాండ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) డెలివరీ బాయ్ పై దాడి కేసులో ముగ్గురు నిందితులకు జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం:– జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ రోడ్డులో ఈ నెల 7వ తేదీన సాయంత్రం ఎం.శ్రీకాంత్ అనే డెలివరీ బాయ్ తన డ్యూటీ ముగించుకుని ఇంటికి వస్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు వాళ్ళు బైక్ పై కట్స్ కొడుతుండగా ఎందుకు కట్స్ కొడుతున్నారు అని ప్రశ్నించి.. బైక్ హారన్ కొట్టినందుకు శ్రీకాంత్ అనే వ్యక్తి పై ముగ్గురు యువకులు తీవ్రంగా దాడి చేసి గాయపర్చిన కేసులో జగద్గిరిగుట్ట పోలీసులు నిందితులను రిమాండ్ చేశారు. జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ నర్సింహా తెలిపిన వివరాల ప్రకారం....జగద్గిరిగుట్ట రిక్షా పుల్లర్స్ కాలానికి చెందిన అనిమల దీపక్, శ్రీనివాస్ నగర్ కు చెందిన కడం వసంత్, జగద్గిరిగుట్ట ఎన్టీఆర్ నగర్ కు చెందిన ఈ.అర్జున్ గౌడ్ అనే ముగ్గురి నిందితులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లుగా సిఐ తెలిపారు.

## శ్రావణ మాసంలో స్వామివారికి ప్రత్యేక పూజలు

శామీర్ పేట / జూలై 28 ( ప్రజా కలం ప్రతినిధి ) :

శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో శివ కేశవులను ఎంతో నిష్టతో ఆరాధిస్తారు. ఇందులో భాగంగా శ్రావణ సోమవారం పురస్కరించుకొని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలను చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లి వద్దకు చేర్చిన శామీర్ పేట పోలీసులు

శామీర్ పేట / జూలై 28 ( ప్రజా కలం ప్రతినిధి ) :

తప్పిపోయిన బాలుడిని శామీర్ పేట పోలీసులు తన తల్లి వద్దకు చేర్చారు. ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో శామీర్ పేట పోలీస్ స్టేషన్ పెట్రోలింగ్ మొబైల్ 1 వాహనము తిరుగుతుండగా మూడు చింతలపల్లి వద్ద సుమారు 10 నుంచి 12 ఏళ్ల బాలుడు కనిపించాడు. ఎక్కడి నుంచి వచ్చాడో ఎలా వచ్చాడో తెలియదని, సరైన వివరాలు తెలవకపోవడంతో



పోలీసులు ఆ బాలున్ని శామీర్ పేట పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. శామీర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ ఆ బాలునితో మాట్లాడి తన పేరు బన్నీ, తన తల్లి పేరు రేణుకగా తెలునుకున్నాడు. వెంటనే అన్ని సమీప పోలీస్ స్టేషన్లతో మాట్లాడగా బాలుడు జవహర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెన్నాపూర్కు చెందినవాడని గుర్తించారు. అనంతరం బాలుడి తల్లి రేణుక మొబైల్ నెంబర్ సేకరించి, ఆమెతో మాట్లాడగా ఆమె తన బాబు కనిపించక పోవడంతో ఏడుస్తూ ఉందని తెలిపారు. తన దగ్గర ట్రావెలింగ్ ఖర్చులు కూడా లేవని చెప్పిందని, దీనిని గమనించిన ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ కానిస్టేబుల్ నరేశ్ను వెంటనే చెన్నాపూర్కు పంపి బాలుడిని తల్లికి అప్పగించారు అప్పగించారు. తన బాబును క్షేమంగా తీసుకొచ్చిన శామీర్ పేట పోలీసులకు తల్లి కృతజ్ఞతలు తెలిపింది.

# రైజింగ్ తెలంగాణ దిశగా కాంగ్రెస్ ప్రజా పాలన

### రెవెన్యూశాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన.. ఓయూ జేపీసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి



హైదరాబాద్, జూలై 28 (ప్రజాకలం ప్రతినిధి) :

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని ఉస్మానియా యూనివర్సిటీ జేపీసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ మంత్రిగారి దృష్టికి ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి కొరకు నిధులను కేటాయించాలని, యూనివర్సిటీ లో ఉద్యోగాల భర్తీకి కృషి చేయాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేశామన్నారు. అంతేకాకుండా పిజి,ఇంజనీరింగ్, ఎంబిబిఎస్,డిగ్రీ,ఇంటర్, పార్మసీ, పాలిటెక్నిక్ మరియు ఇతర కోర్సులలో అడ్మిషన్లు మొదలైన సందర్భంగా విద్యార్థులకు అవసరమైన కులం, ఆదాయం మరియు ఇతర సర్టిఫికెట్లను సకాలంలో అందేలాగా రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలు ప్రజల ఆదరణ పొందినాయి అన్నారు, అధికారంలోకి వచ్చిన పద్దెనిమిది నెలలోనే ఆరు గ్యారెంటీలను నూటికి తొంబై శాతం అమలు చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వం లో ప్రజల సంక్షేమమే దెయ్యంగా కాగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రైజింగ్ తెలంగాణ దిశగా ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు రమేష్,రాజేందర్, శివాజీ, శ్రీను, చరణ్,అరుణ్, శ్యామ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారినా పేదల సంక్షేమం ఆగకూడదు

### -రేషన్ కార్డులు పంపిణీ చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, జులై 28,(ప్రజా కలం)

ప్రభుత్వాలు మారినా పేదల సంక్షేమం ఆగకూడదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 1003 రేషన్ కార్డులు జలపల్లి మున్సిపాలిటీలో 319 మొత్తం 1322 మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజాభవన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1003 మంది అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ "మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో గత పదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 6,42,000 రేషన్ కార్డులు జారీ చేయబడ్డాయి. ప్రత్యేకంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే 90,000 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఇది ఒక నిరంతర ప్రక్రియ. ప్రభుత్వాలు మారినా పేదల సంక్షేమం ఆగకూడదు. ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా కార్యక్రమాలు కొనసాగాలి" అని అన్నారు. అలాగే, పలు సాంకేతిక లోపాల కారణంగా రేషన్ కార్డుల మార్పులు, చేర్పులు అటకెక్కిపోయిన అంశాన్ని ఆమె ప్రస్తావిస్తూ మీ సేవ కేంద్రాల చుట్టూ ప్రజలు తిరుగుతున్న తతంగం ముగించాలి. సాంకేతిక లోపాలను వెంటనే సరిదిద్దాలి సవరించిన కార్డులకు రేషన్ వస్తే గానీ వారికి ఉపశమనం. కాబట్టి అధికార యంత్రాంగం నిష్పక్షమంగా స్పందించి ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసీ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మరీ నరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, గడ్డనారం బ్యాంక్ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బాలాపూర్ మండల డిప్యూటీ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణలో మాలలకు తీరని అన్యాయం

### -ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్ల కేటాయింపులో మాలలకు జరిగిన అన్యాయాన్ని సరిచేయాలని వినతి



శామీర్ పేట / జూలై 28 ( ప్రజా కలం ప్రతినిధి ) : ఎస్సీ వర్గీకరణలో మాలలకు తీరని అన్యాయం జరిగిందని మాల మహానాడు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పిఏ. మోహన్ కృష్ణ ఆరోపించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్ల కేటాయింపులో మాలలకు జరిగిన అన్యాయాన్ని సరిచేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన సూచనలను పట్టించుకోకుండా, సరైన ఎంపరికల్ డాటా తీసుకోకుండా జస్టిస్ షమీం అక్తర్ ఇచ్చిన తప్పుడు నివేదిక ఆధారంగా ఎస్సీలను కులాల వారిగా వర్గీకరించారన్నారు. దీంతో మాలలతో పాటు మరో 25 కులాలను గ్రూప్–లో చేర్చి 5% రిజర్వేషన్ కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ 5% సైతం విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ అందకుండా డాక్టర్ రోస్టర్ విధానాన్ని రూపొందించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్–1లో అత్యంత వెనుకబడిన కులాలు 15 ను ఎంచుకొని వారికి 1% రిజర్వేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. వీరికి రోస్టర్ పాయింట్స్ 7 కేటాయించినట్లు చెప్పారు. అలాగే గ్రూప్–IIలో మాదిగ, మాదిగ ఉపకులాలు 18 ను ఏర్పాటు చేసి వారికి 9% రిజర్వేషన్ కేటాయించగా వీరికి 2,16, 27, 47, 52, 66, 72, 87, 97, పాయింట్లు గా కేటాయించారన్నారు. గ్రూప్–III మాల, మాల ఉపకులాలను 26 ఏర్పాటు చేసి వారికి 5% రిజర్వేషన్ కేటాయించగా వీరి రోస్టర్ పాయింట్ లో 22, 41, 62, 77, 91 గా ఉన్నాయని చెప్పారు. ఈ అసంబద్ధత రోస్టర్ విధానంతో మాలలకు, మిగతా 25 కులాలు ఉన్న గ్రూప్ III వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఉదాహరణకు మొన్న శాతవాహన నోటిఫికేషన్ లో ఎస్సీలకు మొత్తం 6 పోస్ట్ లు కేటాయించగా మొత్తం 15% లో 5% ఉన్న మాల ఉపకులాలు వారికి 2 పోస్టులు కేటాయించవలసి ఉండగా ఒక్క పోస్టు కూడా రాలేదన్నారు.

ఈ రోస్టర్ విధానం లోపభూయిష్టంగా ఉందనేది అర్థమవుతుందని, నిజానికి గ్రూప్–1 లోని అత్యంత వెనుకబడిన కులాలకు 2 రోస్టర్ కేటాయించవలసి ఉండగా 7 రోస్టర్ కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రూప్–11 లోని మాదిగ, మాదిగ ఉప కులాల వారికి 7 రోస్టర్ ను, గ్రూప్–III మాల నిజానికి గ్రూప్–1లోని అత్యంత వెనుకబడిన కులాలకు రెండవ రోస్టర్ కేటాయించవలసి ఉండగా ఏడవ రోస్టర్ కేటాయించడం జరిగిందని చెప్పారు. గ్రూప్–2 లోని మాదిగ, మాదిగ ఉప కులాల వారికి రెండవ స్టార్ ను గ్రూప్ 3 మాల, మాల ఉప కులాలకు 16వ రోస్టర్ పాయింట్లను కేటాయించడంతోపాటు మిగతా రోస్టర్ పాయింట్లను సవరించాలని కోరారు. అదేవిధంగా దళితుల జనాభా ప్రకారం ఇచ్చిన హామీ మేరకు 18% రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని, డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ పథకాన్ని వెంటనే ప్రారంభించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఏ. మోహన్ కృష్ణ, జహంగీర్, బాలేష, బలరాం, వెంకటేష్, శ్యామ్, పి. గణేష్, బొక్క నవీన్, మహంకాళి నవీన్, బి. సాయి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com